ANDHRA JYOTI Vijayawada, Regd. No. H. 548

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Telephone 1343

122001

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

మహాకాయుని వివాహ సమస్య

లండన్, ఫిబ్రవరి 8 — పోర్చుగీసు తూర్పు ఆఫ్రికాలోని ఒక గ్రామంలో గాబ్రియల్ మొంజాన్ అనే యువకుడున్నాడు. ఇతడి వయస్సు 21 సంవత్సరాలు. కాని, పొడవు ఏడు అడుగుల పది అంగుళాలు. బరువు 276 పౌండ్లు. పరేళ్ళ వయస్సు వరకు ఇతడు మామూలుగానే వున్నాడు. కాని, ఒకసారి చెట్టుపై నుంచి పడినప్పటి నుంచి విపరీతంగా పెరగసాగాడు. పదహారేళ్ళ వయస్సులోనే ఏడు అడుగుల ఏడంగుళాల పొడవు వున్నాడు. ఇతడిప్పుడు పెండ్లికోసం తహతహ లాడుతున్నాడు. కాని తన సైజుకు తగిన పిల్ల ఎలా దొరుకుతుంది? అన్నదే ఇప్పుడు సమస్య.

సంపుటి 6 :: సంచిక 217 | విజయవాడ, ఫిబ్రవరి 9, 1966 బుధవారం | 6 పేజీలు :: 10 పైసలు

శాంతి, అభ్యుదయాల సాధనకు దీక్షాయుత కృషి

జైపూర్ కాంగ్రెసు మహాసభ దేశానికి మార్గం చూపగలదని ఇందిరాగాంధి ఆశాభావం

పార్టీ కార్యకర్తలు సమైక్యంతో మెలగాలని శ్రీ కామరాజ్ సందేశం

నెహ్రూనగర్ (జైపూర్), ఫిబ్రవరి 8—

దేశాన్ని క్లిష్ట సమస్యలు ఎదుర్కొంటున్న సమయంలో జైపూర్‌లో కాంగ్రెసు మహాసభ జరుగుతున్నదని, శాంతి, అభ్యుదయ లక్ష్యాల సాధనకు మరింత ఉత్సాహంతో మనం కృషిని కొనసాగించడానికి వీలుగా ఈ మహాసభ దేశానికి నిర్దిష్టమైన మార్గం చూపగలదని తాను ఆశిస్తున్నానని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తెలిపారు.

70 వ కాంగ్రెసు మహాసభ సావనీర్‌కు శ్రీమతి ఇందిరా గాంధి ఒక సందేశమిస్తూ గతసారి జైపూర్‌లో కాంగ్రెసు మహాసభ జరిగినప్పుడు కొత్తగా మనకు స్వాతంత్ర్యం సిద్ధించినదన్నారు.

అప్పటినుంచి దేశంలో ఎన్నో మార్పులు జరిగినవని, రాజస్థాన్ రాష్ట్రమే ఎంతో చరిత్రను సృష్టించి ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణంలో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని అమె అన్నారు.

వరదాయతీరాజ్ విషయంలో రాజస్థాన్ మిగతా దేశానికి త్రోవ చూపినదని అమె వివరించారు.

పాత ఫ్యూడల్ వ్యవస్థలోని అసమానతలను, అన్యాయాలను తొలగించడానికి రాజస్థాన్‌లో సమర్థమైన ప్రభుత్వం తీవ్రంగా కృషి సాగిస్తున్నదని, ఆర్థిక, సాంఘిక రంగాలలో కొన్ని విజయాలు సాధించినదని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటిస్తూ ఇందుకు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా, ఆయన సహచరులు సాగించిన కృషి, కాంగ్రెసు సంస్థ నిర్వహించిన కార్యకలాపాలు కారణమన్నారు.

శ్రీ కామరాజ్ సందేశం

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ తన సావనీర్‌కు సందేశమిస్తూ కాంగ్రెస్ వాదులు విభేదాలను విస్మరించి కొత్తగా నాయకత్వానికి ఎన్నికైన శ్రీమతి ఇందిరా గాంధి అడుగుజాడలలో సమైక్యంతో నడవాలని కోరారు.

కాంగ్రెస్ వాదులు ఇలాచేస్తేనే ఆహారం, రక్షణ, శాంతి, సోషలిజం లక్ష్యాల సాధనకు సమైక్య కృషి జరపాలని దేశానికి విజ్ఞప్తి చేసే నైతిక హక్కు మనకు వుండగలదన్నారు.

అంతర్జాతీయ రంగంలో అందరితోను మనం స్నేహాన్ని కోరుతున్నామన్నారు.

తాష్కెంట్ ప్రకటనను అమలుజరపడంవల్ల భారత, పాకిస్తాన్‌ల మధ్య నూతన శాంతియుగం ప్రారంభం కాగలదని కామరాజ్ చెబుతూ, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఈ లక్ష్యం కోసమే నిర్యాణం చెందారన్నారు.

భారతదేశంలో ఏ వ్యక్తి ఆహారం కొరతవల్ల బాధపడకుండా చూడాలన్న పిలుపును జైపూర్ కాంగ్రెసు నుంచి మనం ప్రజలకు అందివ్వాలని శ్రీ కామరాజ్ ఈ సందేశంలో తెలుపుతూ గ్రామాలు పట్టణాలకు ఆహారం సరఫరా చేయాలని ఇందుకు మారు పట్టణాలు గ్రామ ప్రాంతాలకు ఇతర జీవితావసర వస్తువులు అందజేయాలని అన్నారు.

భూసంస్కరణలను అమలుజరపడం మన విధానాలలో మైలురాయి కావాలని, గ్రామ ప్రాంతాలలో ప్రజాస్వామిక విప్లవం వచ్చి అది సోషలిస్టు సమాజానికి పునాది కావాలని శ్రీ కామరాజ్ అన్నారు.

5 వేలమంది వియత్నాం పౌరులకు రష్యాలో పైలట్లుగా శిక్షణ

విన్నిపెగ్, ఫిబ్రవరి 8—జెట్ యుద్ధ విమానాల పైలట్లుగా అయిదు వేల మంది ఉత్తర వియత్నాం పౌరులు సోవియెట్ రష్యాలో శిక్షణ పొందుతున్నట్లు కెనడా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి టిన్ ఒక్ నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్ ఈ విషయాన్ని తనకు స్వయంగా తెలియజేసినట్టు ఈయన పేర్కొన్నారు.

టిన్ ఒక్ నవంబర్ 23 నుంచి నెలరోజులు ఉత్తర వియత్నాంలో పర్యటించి వచ్చారు.

ఢిల్లీలోని మాజీ సైనికుల సమష్టి వ్యవసాయ సహకార సంఘం ప్రతినిధుల ప్రధాని ఇందిరాగాంధిని కలుసుకుని కేరళకు పంపే నిమిత్తం నాలుగు బస్తాల బియ్యాన్ని ఇచ్చినప్పటి చిత్రం

1967 లోపుగానే చంద్ర గోళానికి మానవ యాత్ర

లండన్, ఫిబ్రవరి 8— రష్యన్లు ఈ సంవత్సరం ఆఖరికి వరసగా కొన్ని ల్యూనిక్ రోదసీ నౌకలను ప్రయోగిస్తారట. అవి చంద్రమండలంలో దిగగానే వాటిలో నుంచి బ్రూక్లర్లవంటి శకటాలు బయటికి వచ్చి భూమి మీద నుంచి పంపే ఆజ్ఞల ప్రకారం సంచరిస్తూ ఫొటోలు తీస్తాయట.

జోడ్రెల్ బ్యాంక్ డైరెక్టరు సర్ బెర్నార్డ్ లోవెల్ పై విధంగా జోస్యం చెబుతున్నారు.

అంతేకాదు; చంద్రునిపై మొదటగా కాలుపెట్టే ప్రాణి ఒక శునకం కాగలదని, అది అక్కడి పరిస్థితులకు తగిన దుస్తులు ధరించి వుంటుందని, రోదసీ నౌక నుంచి వెలువడే అదియశేష్వగా విహరిస్తుందని, దానిలో మార్పులను భూమి మీద శాస్త్రవేత్తలు టెలివిజన్ ద్వారా పరిశీలిస్తారని కూడా సర్ బెర్నార్డ్ ఊహిస్తున్నారు.

1967 ఆఖరయ్యే లోగానే రష్యన్లు మానవుడిని చంద్రగోళానికి పంపించగలరని ఆయన భావిస్తున్నారు.

రోదసీనౌకను సురక్షితంగా చంద్రమండలంపై దింపగలగడమే పరమాద్భుత చర్య అని, ఈ సంవత్సరాంతానికి కాని, వచ్చే సంవత్సరారంభంలోకాని చంద్రమండలం చుట్టూ పరిభ్రమణకు రష్యన్లు మానవునితోసహా రోదసీనౌకను పంపడం సంభవమని, ఆ తరువాత కొద్ది నెలలోనే మానవునితో సహా రోదసీనౌకను చంద్రమండలంపై దింపడానికి ప్రయత్నం జరగవచ్చునని ఆయన అన్నారు.

లూనా-9 నుంచి సంకేతాలు రావడం నిలచిపోయినట్లేనని జోడ్రెల్ బ్యాంక్ అబ్సర్వేటరీ పరిశోధనాలయం నేడిక్కడ అధికారికంగా ప్రకటించింది. ఈ వ్యోమనౌక చంద్రమండలంపై దిగినప్పటినుంచి తాము సంకేతాలను వినగలిగామని, అవన్నీ సంకేతాన్ని కూడా విన్నామని ఈ పరిశోధనాలయం డైరెక్టర్ బెర్నార్డు లోవెల్ వివరించారు.

బీద ప్రజలకు నివాస సౌకర్యాల కల్పన

హైదరాబాద్ కార్పొరేషన్ శ్రద్ధ వహించడం లేదని శ్రీ ఒవాసి నిశిత విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 8—

గుడిసెలలో నివసించే బీద ప్రజల పరిస్థితిని మెరుగుపరచడానికి హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఏమీ చేయలేకపోయిందని మజ్లిస్ సభ్యుడు శ్రీ సుల్తాన్ సలాలుద్దీన్ ఒవాసీ నేడు నిశితంగా విమర్శించారు.

ధనికవర్గాలకు అధికసౌకర్యాలు సమకూర్చడానికి కార్పొరేషన్ అధిక శ్రద్ధ వహిస్తున్నదని ఆయన అన్నారు.

కార్పొరేషన్ సమావేశంలో బడ్జెట్ ప్రతిపాదనలపై ఆయన ప్రసంగించారు. కార్పొరేషన్ ఏ కార్యక్రమాలను చేబూనుతున్నా అవి ధనికవర్గానికి లాభదాయకంగా ఉంటున్నాయని కూడా ఆయన చెప్పారు.

వివిధప్రాంతాలలో వివిధకార్యక్రమాలకు నిధులను కేటాయించడంలో పాక్షికవైఖరి అవలంబించడం జరుగుతున్నదని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కె. అబ్బాస్ చెప్పారు. కాంగ్రెస్ సభ్యులను ఎన్నుకొన్న ప్రాంతాలకు అధికమొత్తాలను కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

శకటాలను అనవసర కార్యక్రమాలకు వినియోగిస్తున్నారని, పైనందిన పరిపాలన కార్యక్రమం కుంటువడుతున్నదని విమర్శించారు. బృహత్పణాళికను రూపొందించడంలో జరుగుతున్న జాప్యంపట్ల విచారం వెలిబుచ్చారు. ఇదిలేకుండా ఏ కార్పొరేషన్ ఎక్కువ కాలం మనజాలదన్నారు. రోడ్లను విస్తరణచేసే కార్యక్రమాన్ని కూడా కార్పొరేషన్ నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు.

బడ్జెట్ నగరాభివృద్ధికి కేటాయించిన అయిదులక్షల రూపాయలు చాలవని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పీలాస్వామి చెప్పారు. చెనుకు ఇచ్చిన వారి అభివృద్ధికి బడ్జెట్‌లో 25 లక్షల రూపాయలు కేటాయించాలని కూడా ఆయన అన్నారు.

అధ్యక్షస్థానంలో నగరమేయర్ శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి కొంతసేపు ఉన్నారు. తరువాత డిప్యూటీ మేయర్ శ్రీ రహమత్ అలీ ఉన్నారు. సమావేశం రేపటికి వాయిదా పడింది.

మెదక్ జిల్లాలో విమాన ప్రమాదం

పైలెట్ మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8—మెదక్ జిల్లా యేవాపురంవద్ద జెట్ విమానం ఒకటి కూలిపోయిందని నేడిక్కడకు చేరిన సమాచారాన్ననుసరించి తెలియవచ్చింది. విమానం కాలిపోగా పైలెట్ మరణించాడు.

ఈ సంఘటన నేటి ఉదయం జరిగిన రక్షణ దళాలకు చెందిన విమానం మెదక్ జిల్లాలో రెండు రోజుల క్రితం కాలిపోయిందని పైలెట్ మృతి చెందాడని ఒక పోలీసు ఉన్నతాధికారి చెప్పారు.

ఇక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి, విమానయానశాఖ అధికారులకు మెదక్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఈ సంఘటన తెలియపరచినట్లుగా తెలుస్తున్నది.

ఇంతవరకు ఎట్టి అధికార ప్రకటన జరగలేదు. వార్తను ధృవీకరించిన అధికారులు తమ పేర్లను వెల్లడించడానికి నిరాకరించారు.

యుద్ధ ఖైదీల మార్పిడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—ఇండో-పాకిస్తాన్ సరిహద్దు సమీపంలోని హుస్సేన్ వాలావద్ద ఇండియా, పాకిస్తాన్‌లు యుద్ధఖైదీల రెండవ జట్టును పరస్పరం మార్పిడి చేసుకొన్నాయి.

ఇండియా 163మంది పాకిస్తాన్ ఖైదీలను అప్పగించగా, పాకిస్తాన్ 175 మంది భారతీయ సైనికులను అప్పగించింది.

హైదరాబాద్‌కు, పూనాతో మైక్రోవేవ్ సంబంధాలు

టెలిఫోన్ చందాదారులకు అధిక సౌకర్యం సమకూరగలదని శ్రీ రెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 8—

దేశంలోని ప్రముఖ కేంద్రాలతో తమ టెలిఫోన్ చందాదారులు సూటిగా డయల్‌చేసే విధంగా హైదరాబాద్‌కు పూనాతో మైక్రోవేవ్ ద్వారా సంబంధం ఏర్పరచడం జరుగుతుందని టెలిఫోన్‌ల డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీ ఎస్. బి. రెడ్డి నేడు చెప్పారు.

రాష్ట్రంలోని కోస్తా పట్టణాలతో హైదరాబాద్‌కు కొయాక్సియల్ కేబుల్ ద్వారా ట్రంకు కాల్స్ ఏర్పాటు చేయడానికి చతుర్థ ప్రణాళికలో అవకాశం కలుగచేయడం జరిగిందని కూడా శ్రీ రెడ్డి చెప్పారు. ఇందువల్ల ట్రంక్ కాల్స్‌కు ఎట్టి అంతరాయాలు ఉండవు.

దేశంలో హైదరాబాద్ జిల్లా ఉత్తమమైన దిగా నిపుణులు అంగీకరించారని శ్రీ రెడ్డి నేడు తన కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు. బిల్లుల వసూలులో హైదరాబాద్ సమర్థనీయంగా వ్యవహరిస్తున్నది. హైదరాబాద్ వంపుతున్నంత సమర్థనీయంగా త్వరితంగా మరే ఇతర పట్టణంగాని, నగరంగాని బిల్లులను వంపడంలేదు. హైదరాబాద్ టెలిఫోన్ జిల్లాలో ఒక గుమాస్తా రోజుకు అయిదువేల పేజీలు వరిష్కరిస్తున్నారు.

చతుర్థ ప్రణాళికాంతానికి 35 వేల లైన్లు అయిదవ వంచవర్ష ప్రణాళికాంతానికి 60 వేల లైన్లకు విస్తరణ చేయడం ఈజిల్లా తన లక్ష్యంగా కలిగివున్నదని ఆయన చెప్పారు. మూడవ ప్రణాళిక ఆరంభిస్తే నప్పుడు ఈ జిల్లాలో ఎనిమిదివేల లైన్లుఉన్నాయన్నారు. దక్కన్ గోల్కొండాలో మినహా మిగతా అన్నిఎక్స్ఛేంజిలలోను టెలిఫోన్ కనెక్షన్లు ఇవ్వగలిగిన స్థితిలో ఈ జిల్లా ఉందన్నారు. గౌలిగూడా ప్రాంతంలో చందాదారుల సంఖ్య అధికంగా ఉందన్నారు. సికింద్రాబాద్‌లో కంటోన్మెంట్ ప్రాంతంలో ప్రయోగార్థం 12వ తేదీన ఒక కొత్త టెలిఫోన్ ఎక్స్ఛేంజి ప్రారంభిస్తారు.

రేటులు పెరగడంవల్ల ఈజిల్లా ఆదాయం 15 శాతం వరకే పెరగగలదని భావిస్తున్నట్టుగా ఆయన చెప్పారు.

"చైనా దురాక్రమణ ఎత్తుగడలు విఫలంకావ తప్పదు"

పీకింగ్‌కు ఢిల్లీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 — ఇండియా పట్ల చైనా "దురాక్రమణ ఎత్తుగడలు" విఫలం కావడం తథ్యమని పీకింగ్‌కు ఢిల్లీ నేడు స్పష్టం చేసింది.

చైనా ప్రభుత్వం జనవరి ఆరవ తేదీన చేసిన "బెదరింపులను" త్రోసి పుచ్చుతూ పీకింగ్ ప్రభుత్వం పంపిన నోట్ చైనా విస్తరణ కాంక్ష, దురాక్రమణ ఎత్తుగడలను బహిర్గతం చేస్తున్నదని భారత ప్రభుత్వం పేర్కొన్నది.

చైనా దౌత్యకార్యాలయానికి నేడు అందజేసిన నోట్‌లో తన సేనలు లడఖ్‌లోని నిస్సైనిక మండలంలోను, ఖాట్లా కనుమ ప్రాంతంలోను, లాంగ్పూ ప్రాంతంలోను ప్రవేశించినట్టు చైనా ఒప్పుకొన్నట్టు ఇండియా స్పష్టంచేసింది.

జనరల్ చౌధురి నేడే రావల్పిండి పయనం

సేనల ఉపసంహరణపై పాక్ ప్రధాన సైనికాధికారితో రెండవ ఘట్టం చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—

పాకిస్తాన్ ప్రధాన సైనికాధికారి జనరల్ మహమ్మద్ మూసాను కలుసుకొనడానికై భారతీయ ప్రధాన సైనికాధికారి జనరల్ జె.ఎన్. చౌధురి రేపు రావల్పిండి వెళ్ళనున్నారని అధికారరీత్యా ప్రకటన జరిగింది.

శ్రీ చౌధురి ఈనెల 10 వ తేదీన తిరిగి న్యూఢిల్లీ వస్తారు.

చౌధురి, మూసాలు కలుసుకొనడం ఇది రెండవపారి. గత సంవత్సరం ఆగస్టు అయిదవ తేదీనాటి స్థానాలకు ఉభయసేనాధ్యక్షులు సేనలను ఉపసంహరించే కృషిలో కలిగిన అభివృద్ధిని వీరు సమీక్షిస్తారు.

జనవరి 22 వ తేదీన న్యూఢిల్లీలో వీరిద్దరు సమావేశమైనప్పుడు సేనల ఉపసంహరణకు పథకాన్ని రూపొందించారు.

తాష్కెంట్ ప్రకటనకు అనుగుణంగా సేనల ఉపసంహరణ కార్యక్రమం ఫిబ్రవరి 25 వ తేదీకి పూర్తికావలసి వుంది.

మైసూరులో రైతులకు కల్పించే వరవతి సౌకర్యాలు స్వల్పంగావున్న కారణంగా వారు అధికోత్పత్తిని సాధించగల స్థితిలో లేరని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఆలా చెప్పినట్టు గుల్బర్గా వార్త.

20 మునిసిపాలిటీలకు మంచినీటి సప్లయి పథకాలు

రు. 20 లక్షల సహాయానికై కేంద్రాన్ని అభ్యర్థించినట్టు రాష్ట్ర మంత్రి వెల్లడి

1967 లోగా మునిసిపల్ ఎన్నికలు జరుగవట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 8

రాష్ట్రంలోని దుర్భిక్ష ప్రాంతాలలోని మునిసిపాలిటీలలో మంచినీటి సరఫరా నిమిత్తం ప్రత్యేక పథకాలను చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం సహాయాన్ని కోరినట్టు రాష్ట్ర మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి శ్రీ ఎన్. చెంచురామానాయుడు నేడిక్కడ పేర్కొన్నారు.

మంచినీటి సరఫరా కొరతగల 20 మునిసిపాలిటీలు రాష్ట్రంలో కలవని, ఒక్కొక్క మునిసిపాలిటీకి లక్ష రూపాయలు పొదుపు కేటాయించే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వాన్ని మొత్తం 20 లక్షల రూపాయలు

మిగతా 2 వ పేజీలో)

M/s ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ కార్పొరేషన్,

(Tel: "INDENCO" Phone: 2326)

శేషమహల్‌రోడ్ : : విజయవాడ-1.

వారిని

కృష్ణా, గుంటూరు మరియు నెల్లూరు జిల్లాలలో మా

ADVANI-OERLIKON

అద్వాని-ఓర్లికాన్ ఎలక్ట్రోడ్స్ మరియు ఎక్విప్‌మెంట్సు అమ్మకమునకు "ఏరియా సబ్ డిస్ట్రిబ్యూటర్లు"గా నియమింపబడినారని తెలియజేయ సంతోషిస్తున్నాము.

జె. బి. అద్వాని-ఓర్లికాన్ ఎలక్ట్రోడ్స్ ప్రైవేట్ లిమిటెడ్,
రాడియ హౌస్, రాంపార్ట్‌రో-ఫోర్ట్, బొంబాయి-1.

1966 ఫిబ్రవరి 9 బుధవారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
మాఘ బహుళ చవితి
చవితి: ఉ॥7.12 వరకు; తె॥4.50 హస్త:రా॥ 9.59
వర్జ్యం : ఉ॥ 7.36 నుంచి 9.04 వరకు
తె॥ 5.36 నుంచి

1966 ఫిబ్రవరి 10 గురువారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
మాఘ బహుళ షష్ఠి
షష్ఠి : తె॥ 3.15 చిత్త : రా॥ 8.49
శేష వర్జ్యం : ఉ॥ 7.07 వరకు
వర్జ్యం : రా॥ 2.19 నుంచి 3.54 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

వియత్నాం సంక్షోభం

అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ వియత్నాం యుద్ధాన్ని తుదివరకు కొనసాగించడానికే నిశ్చయించినట్లు కనిపిస్తున్నది. అటో ఇటో తేల్చుకొనడమే ఆయన ఉద్దేశమైనట్లు మొన్న హోనోలులూ సందర్శించిన సందర్భంలో దక్షిణ వియత్నాం నాయకులకిచ్చిన హామీనిబట్టి గ్రహించవచ్చు.

దీనికి ఆయన చెప్పిన కారణం ఇది : వియత్నాంలో కమ్యూనిస్టుల ఆట కట్టించకపోతే వారి దురాక్రమణ దాహం ఇంకా ఎక్కువ అవుతుంది. వియత్నాంలో కాకపోతే, మరొక చోటనైనా వారిని ఎదుర్కొనక తప్పదు. అక్కడ, అప్పుడు వారిని నిలువరించడం మరింత కష్టసాధ్య మవుతుంది.

ప్రెసిడెంట్ జాన్సన్ వాదంలో ఒక దృష్టితో చూస్తే సబబు లేకపోలేదు. ఇప్పుడు ప్రత్యక్ష యుద్ధం దక్షిణవియత్నాంలో కమ్యూనిస్టు గెరిల్లాలకు, ప్రభుత్వ సేనలకు, వారికి అండగా నిలిచిన అమెరికన్ సేనలకు మధ్యనే జరుగుతున్నప్పటికి, పరోక్ష యుద్ధం అమెరికా, చైనాల మధ్యనే సాగుతున్నది. చైనా తన యుద్ధాన్ని వియత్కాంగ్ గెరిల్లాల ద్వారా, ఉత్తరవియత్నాం ద్వారా జరిపిస్తున్నది. తాను వెనుక వుండి ఈ విషాద నాటకాన్ని ఆడిస్తున్నది. దక్షిణవియత్నాంను పూర్తిగా కమ్యూనిస్టు ఆధిపత్యం క్రిందికి తేవడం దాని లక్ష్యం.

దీన్ని ఏమైనాసరే, నిరోధించి తీరాలని అమెరికా కంకణం కట్టుకున్నది. ఈ లక్ష్య సాధనకు అది నాలుగైదేళ్ళుగా సకల ప్రయత్నాలు చేసింది. లక్షలాది సైనికులను వియత్నాం యుద్ధరంగంలోనికి దింపింది. గెరిల్లాలకు సహాయం చేస్తున్నదనే కారణాన ఉత్తర వియత్నాంపై ఒక ఏడాదిగా విమానాల దాడులను కూడా కొనసాగిస్తున్నది.

ఈ యుద్ధం ఫలితంగా ఉభయ పక్షాలకు అపార జన, ధన నష్టం వాటిల్లడం, ఆగ్నేయ ఆసియా ఉద్రిక్తతలకు ఆలవాలం కావడం తప్ప, సమస్య పరిష్కారోన్ముఖం కావడం లేదు.

సమస్యను యుద్ధరంగంనుంచి చర్చా వేదికకు మరల్చడానికి అమెరికా ప్రయత్నాలు చేయకపోలేదు. కాని, అవేవీ ఫలించలేదు. ఉభయ పక్షాలు తమ తమ పట్టుదలలను విడనాడకపోవడమే దీనికి కారణం. దక్షిణ వియత్నాంనుంచి అమెరికన్ సేనలు ఉపసంహరించుకుంటేతప్ప శాంతి చర్చలు సాధ్యం కావని ఉత్తర వియత్నాం షరతు పెడుతున్నది. ఉత్తర వియత్నాం గెరిల్లాలకు తోడ్పడుతున్నంతకాలం తాము తమ సేనలను ఉపసంహరించుకోబోమని అమెరికా పట్టు పడుతున్నది.

ఈ ప్రతిష్టంభనను పరిష్కరించడంలో ఒక ముఖ్య పాత్రను వహించగల సోవియెట్ యూనియన్ అందుకు చొరవ చూపకపోవడం ఎంతైనా శోచనీయం. తాను కమ్యూనిస్టు దేశమైనందున తన సానుభూతి ఉత్తర వియత్నాంపై, వియత్కాంగ్ గెరిల్లాలపై వుండవచ్చు. అయినప్పటికి ఒక శాంతికాముక దేశంగా తన పాత్ర తాను నిర్వహించడంలో అది వెనుకాడడానికి అర్థం లేదు.

సోవియెట్ యూనియన్ కమ్యూనిస్టు చైనాతో విరోధం పెట్టుకొనడానికి ఒక కారణం, కమ్యూనిజం విస్తరణకంటె ప్రస్తుత పరిస్థితిలో శాంతియుత సహజీవనమే అనుసరణీయమని అది విశ్వసించడమే. ప్రపంచ వ్యాప్తంగా తనకు, పాశ్చాత్య రాజ్యకూటానికి ఉద్రిక్తతలు సంభవించిన పెక్కుచోట్ల అది ఈ విశ్వాసాన్ని అనుసరించే వ్యవహరించింది. దానిఫలితంగా ఉద్రిక్తతలు సడలడం, ప్రచ్ఛన్న యుద్ధతీవ్రత తగ్గడం జరిగింది.

ఇటీవల ఇండియా, పాకిస్తాన్‌లమధ్య సామరస్యాన్ని సాధించడానికి అది చేసిన కృషి సయితం దాని శాంతి కాంక్షకు అనుగుణంగానే వున్నది. ఇదేవిధమైన చొరవను వియత్నాం సమస్యలో చూపడానికి అది ఎందుకు వెనుకాడాలి? ఇండో-పాక్ సామరస్య సాధనకు అది చేసిన ప్రయత్నానికి అమెరికా అడ్డు చెప్పలేదు. అదే విధంగా వియత్నాం సంక్షోభంలోకూడా అది చొరవ తీసుకోగలిగితే శాంతి కాముక రాజ్యాలు దాన్ని హర్షిస్తాయి. అమెరికాకూడా దానికి అడ్డు చెప్పకపోవచ్చు.

వియత్నాం సమస్య సైనికంగా పరిష్కారం కాబోదన్న విషయం ఏనాడో విదితమైంది. దక్షిణవియత్నాంలో అమెరికన్ సేనలున్నంతవరకు దాన్ని పూర్తిగా వశపరచుకొనడం కమ్యూనిస్టు పక్షానికి అసాధ్యం. అదే విధంగా ఉత్తరవియత్నాంపై ఎంతగా దాడులు సాగించినా, తన సైన్యాన్ని మరింతగా హెచ్చించినా గెరిల్లాలను పూర్తిగా తుడిచిపెట్టడం అమెరికాకు అసాధ్యం. ఈ ప్రతిష్టంభనను పరిష్కారం చేయడానికి ఉభయ పక్షాలు రాజీపడక తప్పదు. ఆ విధంగా రాజీకు దర్చడానికి ఇప్పటివరకు జరిగిన యత్నాలన్నీ విఫలమైనాయి. సమస్య నానాటికి విషమిస్తున్నది. ఈ పరిస్థితిలో ఉత్తర వియత్నాంను అణకెక్కే వేడానికి యత్నించడంద్వారా తన శాంతి కాంక్షను ప్రకటించుకొనడం సోవియెట్ యూనియన్ కర్తవ్యం.

మరొక విమాన ప్రమాదం

ఇటీవల తరచుగా విమాన ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రఖ్యాత అణు శాస్త్రవేత్త డాక్టర్ భాభాతోసహా 117 మంది దుర్మరణానికి కారణమైన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం జరిగి రెండువారాలైంది. ఇంతకంటె పెద్ద ప్రమాదం నాల్గు రోజుల క్రిందటనే జపాన్‌లో సంభవించి 133 మంది అకాల మరణానికి కారణమైంది.

వీటితో మృతుల సంఖ్యలో పోల్చదగినది కాకపోయినా, సోమవారంనాడు శ్రీనగర్-జమ్మూ మధ్య మార్గంలో జరిగిన విమాన ప్రమాదంకూడా ఘోరమైనదే. ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్‌కు చెందిన ఈ విమానంలో సిబ్బందితోసహా మొత్తం 37 మంది వున్నారు.

ఇప్పటివరకు వచ్చిన వార్తలనుబట్టి ఈ విమానం ఏమైందోకూడా తెలియలేదు. శ్రీనగర్ విమానాశ్రయంనుంచి బయలుదేరిన పదహారు నిమిషాలకే దానితో వార్తా సంబంధాలు తెగిపోయాయి. శ్రీనగర్-జమ్మూ మార్గంలో పదిహేను నిమిషాల ప్రయాణ దూరంలో ఎత్తైన బనిహాల్ కనుమ వున్నందున ఆ ప్రాంతంలోనే విమానం కూలిపోయి వుండవచ్చు. ఆ ప్రాంతం సాధారణంగా మేఘావృతమై వుంటుంది కనుక ప్రమాదం జరగడం అసంభవం కాదు.

విమానం దారి తప్పి పాకిస్తాన్‌వైపు వెళ్ళడం జరిగి వుండవచ్చని ఎయిర్‌లైన్స్ ప్రతినిధి ఒకరు ప్రకటించారు. విమానం జాడను కనుగొనడానికి జరిగే ప్రయత్నం వాతావరణం తెరపి ఇవ్వగానే ఫలించవచ్చు. కనుక ప్రమాదమే జరిగివుంటే అది ఏ విధంగా జరిగిందర్యాప్తు చేయవలసి వుంటుంది.

అదృశ్యమైన విమానం ఫోకర్-ఫ్రెండ్‌షిప్ రకానికి చెందినది. అంతకుపూర్వం శ్రీనగర్-ఢిల్లీ మార్గంలోవున్న డకోటా సర్వీసు స్థానంలో కడచిన నవంబరులోనే ఈ విమానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. అధునాతనమైన విమానాలను ఉపయోగిస్తున్నప్పటికి ప్రమాదాలు యథావిధిగా జరిగిపోతూనే వుండడం, అనేక దుర్మరణాలకు కారణం కావడం శోచనీయమైనది. విమాన సంస్థలకు చెందిన సిబ్బంది ఇతోధిక సామర్థ్యంతో విమాన ప్రయాణాలను సురక్షితం చేయగలిగేవరకు వాటిపట్ల ప్రజలలోగల భయ సందేహాలు తొలగిపోవు.

తాష్కెంట్ ఒప్పందం: పాక్ వైఖరిలో మార్పు

కాశ్మీర్‌పై పాకిస్తాన్ వైఖరిలో మార్పు ఢిల్లీలో ఆశ్చర్యం కలిగించింది. రాజకీయవేత్తలు, విదేశాంగ వ్యవహారాల నిపుణులు కూడా దీనికి లోనుకాకతప్పలేదు. భవిష్యత్తులో కాశ్మీర్ సమస్యను పాకిస్తాన్ తిరగదోడకుండా వుంటుందన్న భ్రమ ఎవ్వరికీలేదు. ఉభయ దేశాలమధ్య సంబంధాలను యథాపూర్వ స్థితికి తీసుకురావడానికి జరగవలసిన మంత్రులస్థాయి సమావేశంలో కాశ్మీర్ సమస్య చర్చనీయాంశం కావాలని పాకిస్తాన్ ప్రతిపాదించగలదని ఎవ్వరూ భావించలేదు. తాష్కెంట్ ఒప్పందం జరిగినప్పుడు ఇలాంటిదిజరుగుతుందని ఎవ్వరు ఊహించలేదు. కొందరు ఆశావాదులు ఇండో-పాక్ సంబంధాలు పూర్తిగా చక్కబడినవని భావించారు.

పాకిస్తాన్‌లో యుద్ధోన్మాదులు ప్రెసిడెంట్ అయూబ్‌పై తీవ్రమయిన ఒత్తిడి తీసుకువస్తున్న మాట నిజం. ఇది అనుకున్నదే. పాకిస్తాన్‌లోని ఉన్నతనాయకుల ఆలోచనలో మార్పునే తాష్కెంట్ ఒప్పందంసూచిస్తున్నది. ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్, ఘులాం ఫరూక్, వహబుద్దీన్ ప్రభృతులు ఈప్రకటనను సమర్థిస్తుండగా, భుట్టో, విదేశాంగశాఖ కార్యదర్శి అజీజ్ అహమ్మద్, మిగిలిన పాక్‌సివిల్ అధికారులు కరకు విధానాన్ని అవలంబించాలని చేటి పెడుతున్నారు.

ఏమైనా, తన ప్రభుత్వం చేసిన తాజా ప్రతిపాదనలు, వాటిని విడదల చేసిన వింత తీరు, తాష్కెంట్ ప్రకటనలోని సుహృద్భావానికి విరద్ధమన్న సంగతి అయూబ్‌ఖాన్‌కు తెలియక పోలేదు. ఈనందర్భంలో పాకిస్తాన్‌కుఏవైనా చిక్కులుంటే, ఆ విషయాన్ని ఢిల్లీకి వివరించి దాని సహాయాన్ని అర్థించి వుండవలసింది. కాగా, పాకిస్తాన్ చర్య ఇండియాను కలవర పరచింది; పాకిస్తాన్ ఉద్దేశాలను గురించి అనుమానాలు కలిగించింది.

శ్రీ శాస్త్రి నిర్మొగమోటమి

అయూబ్‌ఖాన్‌కు సంబంధించినంత వరకు కాశ్మీర్ సమస్యపై ఆపోహలకు తావులేదు. తాష్కెంట్ చర్చలలో ఆయన కాశ్మీర్ సమస్యా పరిష్కారం విషయమై పదే పదే ప్రస్తావించారు. అయినా, ఏమీ జరగలేదు. కాశ్మీర్‌పై ఇండియా సార్వభౌమాధికారం చర్చనీయాంశం కాదని శ్రీ శాస్త్రి స్పష్టంగా చెప్పారు. ఈ సందర్భంలో ప్రెసిడెంట్ అయూబ్ ముఖస్తుతులకు కూడా దిగకపోలేదు.

ఆసియా నాయకత్వాన్ని కోరుతున్న పెద్ద రాజ్యం తన చిన్నతమ్ముని కోర్కెను చెల్లించాలన్న ధోరణితో ఆయన మాట్లాడారు. ఈ విషయంలో తాను చేయగలిగింది ఏమీలేదని శ్రీ శాస్త్రి ఖండితంగానే చెప్పారు.

కాశ్మీర్ విషయంలో ఇండియా పట్టుదలను శ్రీ కోసిగిన్ కూడా అయూబ్‌కు స్పష్టంగానే చెప్పారు. కాశ్మీర్‌లో ప్లెబిసైట్‌కు ఆయన అంగీకరించలేదు. కచ్ విషయంలో వలె ఈ సమస్యపై మధ్యవర్తిత్వం కూడా కుదరదని ఆయన స్పష్టీకరించారు.

ఒక సరిహద్దు విషయంలో వివాదంవున్నప్పుడు మధ్యవర్తిత్వం అవసరమే. ఇండియా, పాకిస్తాన్‌ల వంటి దేశాల మధ్య రాజకీయ సమస్యలపై, సార్వభౌమాధికార సమస్య యిమిడివున్న చోట, మధ్యవర్తిత్వం ఎలా సాధ్యం? అయినా, ఎవరు మధ్యవర్తిత్వం వహిస్తారు? ఇప్పటి యుద్ధ విరమణ రేఖనే అంతర్జాతీయ సరిహద్దు చేయదగునని కూడా శ్రీ కోసిగిన్ స్పష్టం చేశారట. ఈ ప్రతిపాదనను అయూబ్ తిరస్కరించారు.

ఈ దశలో శ్రీ కోసిగిన్ తెలివిగా ఒక ప్రతిపాదన చేశారు. రెండు పక్షాలు కూడా రమతమ దృక్పథాలను మార్చుకోనందువల్ల, దాన్ని అక్కడనే వదిలివేయాలని, అంగీకృత విషయాలపైనే ప్రకటన జరగగలదని సూచించారు. ఈ సమస్యను ఇప్పటికి అక్కడే వదిలివేయదగునన్న

శ్రీ

ఇంద్రజిత్

శ్రీ కోసిగిన్ అభిప్రాయాన్నే తాష్కెంట్ ఒప్పందం సూచిస్తున్నది. ఈ అభిప్రాయాన్ని ఇండియా, పాకిస్తాన్‌లు రెండు అమోదించాయి.

ఉభయదేశాల మధ్య సద్భావాన్ని కాపాడడానికి విదేశాలు విషయమై ప్రస్తావించకుండా, ఏకాభిప్రాయంవున్న అంశాలనే తీసుకోవాలన్న "స్పిరిట్"ను పాటిస్తే, ఈ రెండుదేశాల చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని ఆశించబడింది.

కాగా, కాశ్మీర్ సమస్యను ఈ దశలో తిరగదోడడానికి పాకిస్తాన్ ఇప్పుడు ప్రయత్నించడం "తాష్కెంట్ స్పిరిట్"ను ఏరోకంగా త్రోసిరాజనడమే. అంతేకాదు - భుట్టో ధోరణిని పునరద్ధరించడమే. దానివల్ల ఎవ్వరికీ లాభంలేదు. ఇండియా, పాకిస్తాన్‌లు తటస్థీకరణకు పూర్వపు వాతావరణంలోకి ప్రవేశించడమే కాగలదు.

ఇప్పటికీ కాశ్మీర్‌లోని పెద్ద భూభాగం పాకిస్తాన్ ఆక్రమణలోనే వున్నది అంతర్జాతీయ న్యాయశాస్త్ర ప్రకారం యుద్ధ విరమణరేఖ అనేది ఎంతోకాలం అలా సాగదు. అది ఏదో ఒకనాడు అంతర్జాతీయ సరిహద్దు కావలసిందే. మొత్తం ఇండో-పాక్ సమస్యలో భాగంగా ఈ విషయం వచ్చినప్పుడు దాన్ని గురించి చర్చించడానికి తాష్కెంట్‌లో ఇండియా నిరాకరించలేదు.

సెప్టెంబర్ 20 వ తేదీనాటి భద్రతాసంఘం తీర్మానం ప్రకారం ఈ సమస్యను తిరిగి భద్రతా సంఘం పరిశీలనకు తీసుకువెళ్ళాలని పాకిస్తాన్ వత్తిడిచేస్తున్నట్లు కనిపిస్తున్నది. ప్రపంచ సంస్థకు వెళ్ళేముందు, తాను ఇండియాతో ముఖాముఖి చర్చలకు అంగీకరించలేదన్న మాట రాకుండా వుండడానికే అది తాష్కెంట్ చర్చలకు అంగీకరించినట్లు కనిపిస్తున్నది. కాని, భద్రతాసంఘంలో కాశ్మీర్ సమస్యపై కొత్తగా చర్చవల్ల తనకు వారిగేడీమీలేదన్న సంగతిని పాకిస్తాన్ గుర్తించినట్లు కనిపించదు.

ఇందువల్ల, ఏమి జరుగుతుందంటే తాష్కెంట్ ఒప్పందంవల్ల సాధించిన ఫలితాలు వమ్మయిపోతాయి; భారత ఉపఖండంలోని కోట్లాది ప్రజల ప్రయోజనాలకే భంగం కలుగుతుంది.

పోతే, భద్రతాసంఘానికిగల అధికారాలు కూడా అవధిలేనివికావు. భద్రతాసంఘంకూడా సమితి ప్రణాళికలోని ఆరవ, ఏడవ అధ్యాయాల ప్రకారం వ్యవహరించగలదు. ఆరవ అధ్యాయం ప్రకారం దురాక్రమణను నిరోధించడానికి, శాంతిని స్థాపించడానికి మాత్రమే భద్రతాసంఘం బలప్రయోగం చేయవచ్చు కాని, రెండుదేశాల మధ్య వివాదాన్ని పరిష్కరించడానికి అది బలప్రయోగం చేయడానికి వీలులేదు. కాగా, కాశ్మీర్ సమస్యపై అది ఏదైనా సిఫారసులనే చేయగలదు గాని ఆదేశాలు యివ్వలేదు.

పాపం, కాశ్మీర్ సమస్య "రావణాసురుని కాష్ఠం" వలె మండుతూ వుండడానికి బ్రిటన్, చైనాలు చాలా ప్రయత్నిస్తున్నాయి. తాష్కెంట్ ఒప్పందం జరిగినందుకు బ్రిటన్‌కు చాలా బాధగా వున్నది. రెండు కామన్వెల్త్ రాజ్యాల మధ్య ఒప్పందంలో తన ప్రమేయం లేనందుకు దానికి చాలా గుర్రుగావున్నది.

పోతే, తాష్కెంట్ ఒప్పందంపట్ల చైనాకు కూడా కడుపు మంటగానే వున్నది. ఆ ఒప్పందాన్ని అది విమర్శించింది కూడా. అయితే, పాకిస్తాన్ నొచ్చుకోకుండా వుండాలని అది చాలా జాగ్రత్త పడుతున్నది కూడా. ఇండియా, పాకిస్తాన్‌లు తగవులాడుకుంటూవుంటే తమకు ప్రయోజనమనే ధోరణిలోనే రెండూ వున్నాయి.

అయితే, అదృష్టవశాత్తు తాష్కెంట్ ఒప్పందం తుచ. తప్పకుండా అమలు జరగాలన్న ధోరణిలో అమెరికా, రష్యాలు వున్నాయి. నాలుగు వారాలక్రితం శాస్త్రి, అయూబ్‌లు ఏకాభిప్రాయానికి రాలేకపోయిన సమస్యను తిరిగి మంత్రుల స్థాయిలో చర్చించాలన్న ప్రతిపాదనలోగల ఆదౌచిత్యాన్ని ఈ రెండు దేశాలు గుర్తించాయి. కాగా, పాకిస్తాన్ ఎత్తుగడలకు ఇండియా లొంగబోవడంలేదు. నిజానికి పాకిస్తాన్ క్వింపుంను మనం భారుచేయనక్కరలేదు. ఈ దెబ్బతో ఎవరు శాంతిని కోరుతున్నారో, యెవరు కోరడంలేదో ప్రపంచానికి స్పష్టంగా తెలియవస్తుంది.

హైదరాబాద్‌లో ఇద్దరు రేషనింగు అధికారుల అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8 — జంట నగరాలలో చట్టబద్ధమైన రేషనింగు ప్రవేశపెట్టిన వారం రోజులకు లోపుగా కొత్తగా ఏర్పాటుచేసిన రేషనింగు శాఖకు చెందిన ఇద్దరు అధికారులను అవినీతి అరోపణలపై ప్రత్యేక పోలీసు శాఖవారు అరెస్టు చేశారని ప్రత్యేక పోలీసు శాఖ సూపరింటెండెంట్ శ్రీ రంగయ్యనాయుడు నేడిక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఒక రేషన్ దుకాణదారువద్ద లంచంతీసుకున్న నేరంపై ప్రాంతీయ రేషన్ అధికారి మాజీ తహశీల్దారు అయిన సుందరశర్మను, మరొక సూపరింటెండెంట్ లంచం తీసుకుంటున్న సమయంలోను పోలీసులు అరెస్టు చేశారని ఆయన తెలిపారు.

తమ శాఖసిబ్బంది పట్టుకున్న అనేక అవినీతి కేసులను అయన పేర్కొన్నారు.

హైదరాబాద్‌లోని ప్రభుత్వోద్యోగుల వినియోగదారుల కోఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ నేనోజరుగా వున్న డిప్యూటీ రిజిస్ట్రార్ గుడు మూర్తిరావు, అతని ఇన్‌స్పెక్టర్ వందనంలపై అవినీతి కేసులు విచారణలో కలవని తెలియజేశారు.

ఈ ఇద్దరు ఉద్యోగులు కోఆపరేటివ్ సొసైటీలోని సరకును ఎక్కువ ధరలకు బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు ఆరోపించబడింది.

ప్రత్యేక పోలీసు శాఖను 1965 జనవరిలో ఏర్పాటు చేశారని, అప్పటి నుంచి మొత్తం 766 కేసులను పట్టుకున్నామని, వాటిలో అక్రమ విద్యుత్తుకు సంబంధించినవి 132, బ్లాక్ మార్కెట్‌కు చెందినవి 215, రాష్ట్రాల మధ్య దొంగరవాణా: 214, జిల్లాల మధ్య దొంగి రవాణా: 54, ఇతరమైనవి 151 కలవని అయన చెప్పారు.

శ్రీ సుందరయ్య న్యూఢిల్లీ రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— భారత అతివాద కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య నేడుసోవియెట్ యూనియన్ నుంచి ఇండియా చేరుకున్నారు.

శస్త్రచికిత్స కోసం అయన రష్యా వెళ్ళిన విషయం పాఠకులకు విదితమే.

చంద్రమండలం ఉపరితల దృశ్యాలు

మిల్లిమీటర్ పొడవున్న రాళ్ల చిత్రాలతోసహా సోవియెట్ టెలివిజన్‌లో ప్రసారం

మాస్కో, ఫిబ్రవరి 8—

లూనా-9 వ్యోమనౌక చంద్రమండలంపై దిగిన స్థల పరిసరాల దృశ్యాలను సోవియెట్ టెలివిజన్ స్టేషన్‌లు నిన్న రాత్రి ప్రసారం చేశాయి.

జల్లెడ చిల్లులవలె వున్న చంద్రమండల నిన్నరాత్రి ప్రసారమైనట్టు "టాస్" వివరించింది.

ఈ ప్రసారంతో లూనా-9 లోని విద్యుచ్ఛక్తి నిల్వలు లుప్తమైపోయినప్పటికి కనుక దీనితో సంబంధాలను నిలిపివేయడం జరిగిందని కూడా ఈ సంస్థ పేర్కొన్నది.

శుక్రగ్రహంనుంచి రేడియో సంకేతాలు

లండన్, ఫిబ్రవరి 8— రష్యాలోని క్రిమియావద్ద వున్న ఒక పరిశోధనాలయంనుంచి శుక్రగ్రహానికి పంపిన రేడియో సంకేతాలు ఆ గ్రహాన్ని తాకి వరావర్తనం చెందిరాగా, వాటిని స్పష్టంగా పినగలిగినట్టు జోడ్రెల్ బ్యాంకి పరిశోధనాలయం అధికారులు నేడు ప్రకటించారు.

తాష్కెంట్ ప్రకటనపై రిట్ పిటిషన్ విచారణ వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య జరిగిన తాష్కెంట్ ఒప్పందం రాజ్యాంగం చెల్లుబాటును సవాలు చేస్తున్న రిట్‌పిటిషన్ విచారణను నేడు సుప్రీంకోర్టు రేపటికి వాయిదా వేసింది.

ఈ పిటిషన్‌ను జమ్మూ-కాశ్మీర్‌లోని భద్రవాహ్కు చెందిన శ్రీ అబ్దుల్ రెహ్మాన్ దాఖలు చేశారు.

ఈ పిటిషన్‌లోని అంశాలు కొన్ని రాజకీయ సమస్యలను సృష్టిస్తున్నవని, వాటిని పరిష్కరించడానికి కోర్టు తగిన వేదిక కాదని ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. బి. గజేంద్రగడ్కర్ పేర్కొన్నారు.

పిటిషనర్ తరపు న్యాయవాది చేసిన విజ్ఞప్తిపై విచారణను కోర్టు వాయిదా వేసింది.

రాజస్థాన్ శాసనసభ బడ్జెట్టు సమావేశం ఫిబ్రవరి 28 వ తేదీన ప్రారంభమౌతుందని జైపూరు వార్త.

పురుషులకు పాక శాస్త్ర శిక్షణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 — గృహ విజ్ఞానం కేవలం బాలికలకే ప్రత్యేకించి బడలేదా, బాలురకు కూడా నేర్పాలని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ శ్రీమతి వైలెట్ అల్వా అన్నారు.

నిన్న ఇక్కడ జరిగిన జాతీయ శ్రీ శిక్షణ సంఘ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీమతి అల్వా "గృహ విజ్ఞానం కేవలం బాలికలకు మాత్రమే ఎందుకు నేర్పాలి?"అని ప్రశ్నించారు. శ్రీల వలెనే పురుషులు కూడా ఇంటిని తీర్చిదిద్దే విషయంలో శిక్షణ పొందడంతోపాటు పాక శాస్త్రకళను తప్పక అధ్యయనించాలని అమె అన్నారు.

ఆదర్శ పతిగా, ఆదర్శమైన తండ్రిగా మెలగడానికి పురుషులకు తగిన శిక్షణ ఇవ్వాలనే విషయం ఎవ్వరూ ఆలోచించడం లేదని శ్రీమతి అల్వా అన్నారు.

కాశీవిశ్వవిద్యాలయం సంఘటనలు

దర్యాప్తుకు ముగ్గురు జడ్జీలతో కమిషన్ నియామకానికి సూచన

వారణాసి, ఫిబ్రవరి 8— ఈ నెల మూడవతేదీన కాశీ హిందూ విశ్వవిద్యాలయం ఆవరణలో జరిగినసంఘటనలపై విచారణకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతను ముగ్గురు న్యాయమూర్తులతో ఒక కమిటీని నియమించాలని ఈ యూనివర్శిటీ కోర్టుకు చెందిన 12 నుంచి సభ్యులు నిన్న కోరారు.

పేరొక సంయుక్త ప్రకటనచేస్తూ ఈవిచారణ న్యాయంగా జరగడానికి వీలుగా రాజకీయ సంఘటనలతో సంబంధంగల అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడనుంచి బదిలీచేయగలదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ఈ నెల మూడవ తేదీన యూనివర్శిటీ ఆవరణలో పోలీసు, సివిల్ అధికారులు వ్యవహరించినతీరు తమకు చాలా ఆందోళన కలిగించినదని వీరన్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 8—రాష్ట్రపతి సహకార శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి ఈ నెల 12వ తేదీన విజయవాడ చేరుకుని ప్రభుత్వ అతిథి గృహంలో బస చేస్తారు. 13వ తేదీన విజయవాడ నుంచి బయలుదేరి జగ్గయ్య పేట వెళ్ళి అక్కడ సహకార రైస్ మిల్లుకు శంకుస్థాపన చేస్తారు. జగ్గయ్య పేట నుంచి ఇక్కడకు వస్తారు.

దేశ ప్రజలందరకు సమానావకాశాల కల్పన

ప్రభుత్వధ్యేయమని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—

ప్రజలందరకు సమానావకాశాలు కల్పించాలని, సంపదను సమంగా పంచివీ చేయాలని ప్రభుత్వం ఆభిలషిస్తున్నట్టు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విశదం చేశారు.

అయితే ఈ భావాల సుఫలాలపై బలవంతంగా రుద్దడం జరగరాదని, మంచిగా వారికి నీటినిగురించి నచ్చచెప్పాలని అమె అన్నారు.

భారత ప్రచారక సంస్థలో శిక్షణపొందుతున్నవారి సమావేశంలో అమె ప్రసంగిస్తూ విద్యద్వారాన, ప్రజలకు నచ్చచెప్పడం ద్వారాను వారి దృక్పథంలో మార్పు తీసుకురావచ్చునన్నారు.

ఈకృషిలో ప్రచారక సాధనాలు ప్రముఖ పాత్ర వహించవలసివున్నట్టు శ్రీమతి గాంధి పేర్కొనగా, కేవలం ప్రభుత్వ నిధానాలను ప్రజలకు వివరిస్తే చాలదని, కొత్త భావాలను వారు అంగీకరించేటట్టు ప్రోత్సహించాలని అన్నారు.

పెక్కు దశాబ్దాలపాటు ఇండియా మూసివేయబడిన పుస్తకంలా వున్నదని, అందువల్ల సాంకేతిక, శాస్త్రీయాభివృద్ధి పోటీలో అది వెనుకబడిపోయినదని ప్రధాని చెలిపారు.

ఇప్పుడు భారతీయ శాస్త్రవేత్తలు, సాంకేతిక శాస్త్రజ్ఞులు తమ తమ పాత్రలను నిర్వర్తిస్తున్నారని, అయినా ఈ పురోగతి ప్రభావం సాధారణ ప్రజలపై ఏమ్మాత్రం ప్రసరించక పోవడం తమకు ఆశ్చర్యకరంగా వున్నదని అమె చెప్పారు.

ఈ కారణంగా ప్రజలను విద్యావంతులుగా చేయడానికి వారిలో ఉత్సాహాన్ని రేకెత్తింప చేయడానికి తీవ్రంగా కృషి జరగాలన్నారు.

ఈ బాధ్యత ప్రచార విషయాలు చూసేవారిపై వున్నదని అమె విశదం చేశారు.

తర్వాత ఉస్మానియా యూనివర్శిటీకి చెందిన జర్నలిజం విద్యార్థుల సుదేశంతో అమె మాట్లాడుతూ జర్నలిస్టులు వాస్తవ విషయాలను వెల్లడించాలన్నారు.

కేంద్ర కార్మిక సంస్థ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ ఫిబ్రవరి 9వ తేదీన బొంబాయిలో కేంద్ర కార్మికసంస్థకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ సంస్థ సాంఘిక, ఆర్థిక పరిశోధనాలయంగా పనిచేస్తుంది. పారిశ్రామికాభివృద్ధి సమస్యలను శాస్త్రీయదృక్పథంతో పరిశీలిస్తూ జాతీయసంస్థగా వ్యవహరిస్తుంది.

మంచినీటి పథకాలు

(1 వ పేజీ తరువాయి)

సహాయం చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించినదని అయన తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన గ్రాంట్స్‌లో ఇంకా ఖర్చుచేయని సొమ్మును నగరంలో రోడ్ల అభివృద్ధికి వినియోగించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కార్పొరేషన్‌కు అదేశాలు పంపినట్టు మంత్రి ప్రకటించారు.

క్రిందటి యేడాది చివరివరకు కార్పొరేషన్ వద్ద ఖర్చుచేయని సొమ్ము 12 లక్షల రూపాయలవరకు కలదని, ఈ యేడాదిలో మరి పది లక్షలు కలిసినవని, అయన చెప్పారు.

రోడ్ల అభివృద్ధి పథకాలలో రోడ్లను వెడల్పుచేయడం, ఫుట్‌పాత్‌లను పెడుగు పరచడం, కొత్త కాలనీలలో కొత్తరోడ్లను నిర్మించడంవంటి కార్యక్రమాలు కలవని అయన తెలిపారు.

త్వరలో ప్రవేశపెట్టనున్న సవరణ బిల్లుపై అభిప్రాయాన్ని తెలుపవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కార్పొరేషన్‌ను కోరిందని అయన చెప్పారు.

కావలిని మునిసిపాలిటీగా అప్ గ్రేడ్ చేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నట్టు శ్రీ చెంచురామానాయుడు ప్రకటించారు.

మునిసిపల్ ఎన్నికల వాయిదా కొనసాగింపు

పాకిస్తాన్‌తో ఇటీవల యుద్ధం సంభవించినందువల్ల రాష్ట్రంలో వాయిదావేసిన 70 మునిసిపాలిటీలలో ఎన్నికలు తాష్కెంట్ ఒప్పందం కుదిరినప్పటికి 1967 కు లోపుగా జరుపబోవని మంత్రి తెలియజేశారు.

31 మునిసిపాలిటీలలో పాత కౌన్సిళ్ళు కొనసాగుతుండగా, 47 మునిసిపాల

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఢిల్లీ.

ఎ. డి. నెం. 1/66. ఈ క్రింది ఉద్యోగాలకు 1966, ఫిబ్రవరి 25వ తేదీ వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

I. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెక్నాలజీ:

ఏ. ఒక ఫోర్‌మెన్, జీతం: రు. 370-20-450-25-575. అర్హతలు: టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా మరియు డైయింగ్, ప్రింటింగ్, ఫినిషింగ్ అండ్ ప్రింటింగ్ మెషినరీ ఎరెక్షన్, మెయింటెనెన్స్ మరియు రన్నింగ్‌లో ఏడు సంవత్సరాల అనుభవం. ప్రాక్టికల్ తరగతులను నిర్వహించడంలో మంచి సామర్థ్యం కలిగివుండాలి.

బి. (i) స్పిన్నింగ్ లాబొరేటరీ మరియు (ii) వీవింగ్ లాబొరేటరీలకు ఇద్దరు అసిస్టెంట్ ఫోర్‌మెన్‌లు. జీతం: రు. 250-10-290-15-380-ఇబి-15-470. అర్హతలు: (i) టెక్స్‌టైల్ టెక్నాలజీ (స్పిన్నింగ్)లో డిప్లొమా. స్పిన్నింగ్ మెషినరీ ముఖ్యంగా కాంబర్స్ రన్నింగ్, మెయింటెనెన్స్, ఎరెక్షన్‌లలో కనీసం అయిదు సంవత్సరాల అనుభవం. (ii) టెక్స్‌టైల్ టెక్నాలజీ (వీవింగ్)లో డిప్లొమా మరియు ఆటోమాటిక్ పవర్ లూమ్స్ ఎరెక్షన్, మరియు మెయింటెనెన్స్‌లలో కనీసం అయిదు సంవత్సరాల అనుభవం.

సి. ఒక మెకానిక్ "ఏ" జీతం: రు. 180-10-290-ఇబి-15-320. అర్హతలు:-సాధారణమయిన విద్యాయోగ్యతలు- మెట్రిక్యులేషన్ గాని దానికి సమానమయిన పరీక్షలో ప్యాసయి వుండాలి. చేనేత పనిలో 15 సంవత్సరాల అనుభవం మరియు ఫాబ్రిక్ డిజైన్‌లో మంచి పరిజ్ఞానం కలిగివుండాలి. ఏదైనా కళాసంస్థలో అనుభవం వుంటే మంచిది.

డి. ఒక సీనియర్ లాబొరేటరీ అసిస్టెంట్. జీతం: 150-5-160-8-240-ఇబి-8-280-10-300. అర్హతలు:- ఫిజిక్స్ లాబొరేటరీలో అయిదు సంవత్సరాల అనుభవంతో ఇంటర్మీడియేట్ సైన్స్, లేదా టెక్స్‌టైల్ టెస్టింగ్ లాబొరేటరీలో మూడు సంవత్సరాల అనుభవంతో టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా.

II. వర్క్‌షాప్

ఎ. (i) ఎలక్ట్రికల్ షాప్ మరియు (ii) కార్పెంటరీ షాప్‌లలోనికి ఇద్దరు ఫోర్‌మెన్‌లు. జీతం: రు. 370-20-450-25-575. అర్హతలు: మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లలో డిప్లొమా లేక దానికి సంబంధించిన రంగంలో సమానమగు పరీక్ష, లేక సూపర్ టైజరీ టెక్నిసియన్‌లో కనీసం రెండు సంవత్సరాల అనుభవంతో సహా ఎలక్ట్రికల్/వుడ్ వర్క్ పాటర్న్ షాప్‌లో కనీసం ఏడు సంవత్సరాల అనుభవంతో ఏదైనా పారిశ్రామిక సంస్థలో నాలుగు నుంచి అయిదు సంవత్సరాల వరకు రెగ్యులర్ ఎంప్లాయీస్ షిప్.

వాంఛనీయం :- నీట్నెంతిని కంట్రోలు చేయగల సామర్థ్యం మరియు అనునిత్య విధానాలలో విద్యార్థులకు బోధించగల సామర్థ్యం.

బి. (i) మెకానిక్ షాప్ మరియు (ii) వెల్డింగ్ షాప్‌లకు ఇద్దరు అసిస్టెంట్ ఫోర్‌మెన్‌లు. జీతం: రు. 250-10-290-15-380-ఇబి-15-470. అర్హతలు:- (i) మెకానిక్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేదా దానికి సమానమయినది లేదా ఏదైనా ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థ వర్క్‌షాప్‌లో మూడు సంవత్సరాల వర్క్‌షాప్ అనుభవంతో పారిశ్రామిక సంస్థలో నాలుగునుంచి అయిదు సంవత్సరాల రెగ్యులర్ ఎంప్లాయీస్ షిప్. వాంఛనీయం:- వెల్డింగ్ గ్రేడ్‌లో అవలంబించిన కన్‌స్ట్రక్షన్లను నిర్వహించగల సామర్థ్యం. లైట్ స్ట్రక్చరల్ స్టీల్స్‌తో నిర్మాణపు పనులు మరియు ప్రీ ఫాబ్రికేషన్‌లో పరిజ్ఞానం.

సి ఒక సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్: జీతం: రు. 325-15-475-ఇబి-20-575 అర్హతలు: మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేదా డిగ్రీ మరియు సూపర్‌వైజరీ స్థానంలో రెండు సంవత్సరాల అనుభవంతో సహా ప్రొడక్షన్ ఇంజనీరింగ్ రంగంలోని వివిధ పనులలో అయిదు సంవత్సరాల అనుభవం.

డి. ఒక సీనియర్ లాబొరేటరీ అసిస్టెంట్ జీతం: రు. 150-5-160-8-240-ఇబి-8-280-10-300 అర్హతలు: అయిదు సంవత్సరాల అనుభవంతో మెకానికల్ ఇంజనీరింగ్‌లో క్రేడ్ సర్టిఫికేట్ లేదా మూడు సంవత్సరాల అనుభవంతో ఇంటర్ సైన్స్ వాంఛనీయం: వివిధ వర్క్‌షాప్ స్టాటిస్టిక్స్ ఎనలైసిస్‌చార్టులు మరియు క్వాలిటీకంట్రోలు చేటాతో టాబులేషన్లను తయారుచేయగల సామర్థ్యం కలిగివుండాలి. మరియు ప్రొడక్షన్ లాబొరేటరీ ఎక్విప్‌మెంట్ /ఇన్‌స్ట్రుమెంట్స్‌ల అవరేషన్/మెయింటెనెన్స్‌లను చేయగలిగి వుండాలి.

ఇ. ఒక మెకానిక్ "ఏ" (మెట్రోలజీ) జీతం: రు. 180-10-290-ఇబి 15-320. అర్హతలు:- 15 సంవత్సరాల వర్క్‌షాప్ అనుభవంతో ఇంటర్మీడియేట్ స్థాయిలో సాధారణ విద్యాయోగ్యత! మెషినిస్టు లేదా ఫిట్టింగ్ గ్రేడ్‌లో గ్రేడ్ సర్టిఫికేట్ వున్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. వర్క్‌షాప్ కొలతల్లో లేదా మెట్రోలజీ పరిజ్ఞానం మరియు వైట్ కేడ్ మెకానిజమ్ అర్థం చేసుకొన గలిగి వుండాలి మరియు మెషరింగ్ ఎక్విప్‌మెంట్‌తో ఆర్టికిల్ నూత్రాలను అన్వయించ గలిగి వుండాలి.

ఎఫ్. (i) మెషీన్ మరియు (ii) వెల్డింగ్‌లకు ఇద్దరు చొప్పున నలుగురు మెకానిక్ "బి" లు. జీతం: రు. 150-6-176-ఇబి-8-205. అర్హతలు:- ఈ రంగంలో అయిదు సంవత్సరాల అనుభవంతో మెట్రిక్యులేట్ లేదా సాధారణ విద్యాయోగ్యతకలిగివుండి. క్రేడ్ సర్టిఫికెట్ కలిగియున్న వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది దీనికి సంబంధించిన షాప్‌లోని విభిన్న పనులలోను మరియు టూల్స్ ఉపయోగంలోను పరిజ్ఞానం అత్యవసరం.

III లైబ్రరీ

ఎ. ఒక లైబ్రేరియన్. జీతము: రు 700-60-1250. అర్హతలు. అవసరము 1. సైన్సులో మొదటి తరగతి మాస్టర్ డిగ్రీ లేక టెక్నాలజీ లేక ఇంజనీరింగ్‌లో మంచి డిగ్రీ. 2. లైబ్రేరియన్ షిప్‌లో డిగ్రీ లేక డిప్లొమా. 3. లైబ్రేరియన్‌గా యూనివర్సిటీ లైబ్రరీలో లేక పబ్లిక్ లైబ్రరీలో అయిదు సంవత్సరముల అనుభవము. 4. రిఫరెన్స్, రీసెర్చ్‌మెథడ్ రియర్స్‌లో విద్యార్థులకు సహాయము చేయగలిగే స్థితిలో యుండవలెను. కోరదగినవి: 1. టెక్నికల్ బైబ్లియోగ్రాఫీస్ మరియు సైంటిఫిక్ ప్రిపరేషన్‌లో అనుభవముండవలెను. 2. పబ్లిక్ వర్క్స్‌లో అనుభవము.

బి. ఒక డిప్యూటీ లైబ్రేరియన్:

జీతము: రు 350-25-500-30-590-ఇబి-30-800-ఇబి-30-830-35-900. అర్హతలు అవసరము: లైబ్రేరియన్ షిప్‌లో గుర్తింపబడిన డిప్లొమాతో సైన్సులో మాస్టర్ డిగ్రీ లైబ్రరీలో బాధ్యతయుతమైన స్థానంలో కనీసం అయిదు సంవత్సరముల అనుభవము. కోరదగినవి: విదేశ భాషలో జ్ఞానము.

సి. నలుగురు కౌంటర్ అసిస్టెంట్లు. జీతము. రు. 110-3-131-4-155-ఇబి-4-175-5-180. అర్హతలు: మెట్రిక్: సమృద్ధిగావున్న లైబ్రరీలో అనుభవము. టైపు రైటింగ్ తెలిసియుండుట. లైబ్రరీ సైన్సులో సర్టిఫికేట్ కోరబడుతున్నది.

డి. ఒక మెక్ "బి"/ఫిలిం ప్రొజక్షనిస్ట్. జీతము. రు. 150-5-175- ఇబి -6-205. అర్హతలు: మెట్రిక్, 16 ఎం. ఎం. మరియు 35 ఎం. ఎం. ప్రొజెక్టర్స్‌ను నిర్వహించుట, ఆపరేట్ చేయుట, హాండిలింగ్ చేయుట. లైసెన్స్ హోల్డర్ అయివుండి, అయిదు సంవత్సరముల అనుభవముండవలెను.

IV సిక్ బె

ఎ. ఒక టెంటర్ హైజినిస్ట్: జీతము. రు. 210-10-290-15-320-ఇబి -15-425: అర్హతలు: గుర్తింపబడిన అనుపత్రిలో మూడు సంవత్సరముల ప్రొఫెషనల్ ఎక్స్‌పీరియన్స్‌తో హైయర్ సెకండరీ అయి వుండవలెను.

బి. ఒక కాంపౌడర్ జీతము. రు. 130-5-175-ఇబి-6-205-7-212 - ఇబి-7 - 240 అర్హతలు: ఫార్మసీలో డిప్లొమాతో మెట్రిక్యులేట్ అయి వుండవలెను. గుర్తింపబడిన అనుపత్రి/డిస్పెన్సరీలో అర్హతగల డ్రస్సర్‌గా రెండు సంవత్సరముల అనుభవము.

సి. ఒక డ్రస్సర్. జీతము. రు. 110-3-131-4-143-ఇబి-4-155. అర్హతలు: గుర్తింపబడిన అనుపత్రి / డిస్పెన్సరీలో డ్రస్సర్‌గా మూడు సంవత్సరముల అనుభవముతో మెట్రిక్యులేట్.

డి. ఇద్దరు మెకిల్ 1 స్పెషలిస్ట్స్—(సర్జన్-జైమ్) కన్‌సాలిడేటెడ్ మంత్లీ రేటు రు. 200/- 1. ఇ. ఎన్ టి. 2. జెనరల్ సర్జన్. అర్హతలు. ఫీల్డ్ కన్సిడరేషన్‌తో ఎం. బి. బి. ఎస్. వారావికి ఒకసారి మూడు గంటల చొప్పున. అక్కడున్న సిక్ బెడ సందర్శించ వలసిన అవసరముండును. 2. బి. డి. ఎస్.గా రెండు సంవత్సరము అనుభవము.

V ఫిజికల్ ట్రైనింగ్

ఒక జిమ్నాస్టిక్ ఇన్‌స్ట్రక్టర్. జీతము: రు. 210-10-290-15-320-ఇబి-15-425 ఫిజికల్ ట్రైనింగ్‌లో డిప్లొమాతో బి. ఎ. ఎస్ ఐ ఎస్‌బో లేక ఇతర అనుభవమున్నచో ప్రాధాన్యత.

VI అడ్మినిస్ట్రేషన్

ఎ. ఒక అక్కౌంటెంట్. జీతము రు. 270-15-435-ఇబి-20-575. అర్హతలు: సెంట్రల్ గవర్నమెంట్ రూల్స్, సి. పి. ఎడ్, రూల్స్, పి. డబ్ల్యు. డి. కోడ్, పి. డబ్ల్యు. అక్కౌంట్సు కోడ్, అక్కౌంట్సు కోడ్‌లో ప్రాథమిక మరియు అనుబంధ రూల్స్ విషయాలలో తగినంత విజ్ఞానముతో గ్రాడ్యుయేట్. నబర్డినేట్ అక్కౌంట్సుసర్వీసు, కాస్టింగ్ మొదలైన అక్కౌంటింగ్ పరీక్షలో ఉత్తీర్ణులై యుండవలెను.

బి. ఒక అసిస్టెంట్ అక్కౌంటెంట్ జీతం: రు. 180-10-290-ఇబి 15-320. అర్హతలు:- 15 సంవత్సరాల వర్క్‌షాప్ అనుభవంతో ఇంటర్మీడియేట్ స్థాయిలో సాధారణ విద్యాయోగ్యత! మెషినిస్టు లేదా ఫిట్టింగ్ గ్రేడ్‌లో గ్రేడ్ సర్టిఫికెట్ వున్నవారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. వర్క్‌షాప్ కొలతల్లో పరిజ్ఞానం మరియు వైట్ కేడ్ మెకానిజమ్ అర్థం చేసుకొన గలిగి వుండాలి మరియు మెషరింగ్ ఎక్విప్‌మెంట్‌తో ఆర్టికిల్ సూత్రాలను అన్వయించ గలిగి వుండాలి.

ఎఫ్. (i) మెషీన్ మరియు (ii) వెల్డింగ్‌లకు ఇద్దరు చొప్పున నలుగురు మెకానిక్ "బి" లు. జీతం: రు. 150-6-176-ఇబి-8-205. అర్హతలు:- ఈ రంగంలో అయిదు సంవత్సరాల అనుభవంతో మెట్రిక్యులేట్ లేదా సాధారణ విద్యాయోగ్యతకలిగివుండి. క్రేడ్ సర్టిఫికెట్ కలిగియున్న వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది దీనికి సంబంధించిన షాప్‌లోని విభిన్న పనులలోను మరియు టూల్స్ ఉపయోగంలోను పరిజ్ఞానం అత్యవసరం.

iii లైబ్రరీ

ఎ. ఒక లైబ్రేరియన్. జీతము: రు 700-60-1250. అర్హతలు. అవసరము 1. సైన్సులో మొదటి తరగతి మాస్టర్ డిగ్రీ లేక టెక్నాలజీ లేక ఇంజనీరింగ్‌లో మంచి డిగ్రీ. 2. లైబ్రేరియన్ షిప్‌లో డిగ్రీ లేక డిప్లొమా. 3. లైబ్రేరియన్‌గా యూనివర్సిటీ లైబ్రరీలో లేక పబ్లిక్ లైబ్రరీలో అయిదు సంవత్సరముల అనుభవము. 4. రిఫరెన్స్, రీసెర్చ్‌మెథడ్ రియర్స్‌లో విద్యార్థులకు సహాయము చేయగలిగే స్థితిలో యుండవలెను. కోరదగినవి: 1. టెక్నికల్ బైబ్లియోగ్రాఫీస్ మరియు సైంటిఫిక్ ప్రిపరేషన్‌లో అనుభవముండవలెను. 2. పబ్లిక్ వర్క్స్‌లో అనుభవము.

బి. ఒక డిప్యూటీ లైబ్రేరియన్:

జీతము: రు 350-25-500-30-590-ఇబి-30-800-ఇబి-30-830-35-900. అర్హతలు అవసరము: లైబ్రేరియన్ షిప్‌లో గుర్తింపబడిన డిప్లొమాతో సైన్సులో మాస్టర్ డిగ్రీ లైబ్రరీలో బాధ్యతయుతమైన స్థానంలో కనీసం అయిదు సంవత్సరముల అనుభవము. కోరదగినవి: విదేశ భాషలో జ్ఞానము.

సి. నలుగురు కౌంటర్ అసిస్టెంట్లు. జీతము. రు. 110-3-131-4-155-ఇబి-4-175-5-180. అర్హతలు: మెట్రిక్: సమృద్ధిగావున్న లైబ్రరీలో అనుభవము. టైపు రైటింగ్ తెలిసియుండుట. లైబ్రరీ సైన్సులో సర్టిఫికేట్ కోరబడుతున్నది.

డి. ఒక మెక్ "బి"/ఫిలిం ప్రొజక్షనిస్ట్. జీతము. రు. 150-5-175- ఇబి -6-205. అర్హతలు: మెట్రిక్, 16 ఎం. ఎం. మరియు 35 ఎం. ఎం. ప్రొజెక్టర్స్‌ను నిర్వహించుట, ఆపరేట్ చేయుట, హాండిలింగ్ చేయుట. లైసెన్స్ హోల్డర్ అయివుండి, అయిదు సంవత్సరముల అనుభవముండవలెను.

IV సిక్ బె

ఎ. ఒక టెంటర్ హైజినిస్ట్: జీతము. రు. 210-10-290-15-320-ఇబి -15-425: అర్హతలు: గుర్తింపబడిన అనుపత్రిలో మూడు సంవత్సరముల ప్రొఫెషనల్ ఎక్స్‌పీరియన్స్‌తో హైయర్ సెకండరీ అయి వుండవలెను.

బి. ఒక కాంపౌడర్ జీతము. రు. 130-5-175-ఇబి-6-205-7-212 - ఇబి-7 - 240 అర్హతలు: ఫార్మసీలో డిప్లొమాతో మెట్రిక్యులేట్ అయి వుండవలెను. గుర్తింపబడిన అనుపత్రి/డిస్పెన్సరీలో అర్హతగల డ్రస్సర్‌గా రెండు సంవత్సరముల అనుభవము.

సి. ఒక డ్రస్సర్. జీతము. రు. 110-3-131-4-143-ఇబి-4-155. అర్హతలు: గుర్తింపబడిన అనుపత్రి / డిస్పెన్సరీలో డ్రస్సర్‌గా మూడు సంవత్సరముల అనుభవముతో మెట్రిక్యులేట్.

డి. ఇద్దరు మెకిల్ 1 స్పెషలిస్ట్స్—(సర్జన్-జైమ్) కన్‌సాలిడేటెడ్ మంత్లీ రేటు రు. 200/- 1. ఇ. ఎన్ టి. 2. జెనరల్ సర్జన్. అర్హతలు. ఫీల్డ్ కన్సిడరేషన్‌తో ఎం. బి. బి. ఎస్. వారావికి ఒకసారి మూడు గంటల చొప్పున. అక్కడున్న సిక్ బెడ సందర్శించ వలసిన అవసరముండును. 2. బి. డి. ఎస్.గా రెండు సంవత్సరము అనుభవము.

V ఫిజికల్ ట్రైనింగ్

ఒక జిమ్నాస్టిక్ ఇన్‌స్ట్రక్టర్. జీతము: రు. 210-10-290-15-320-ఇబి-15-425 ఫిజికల్ ట్రైనింగ్‌లో డిప్లొమాతో బి. ఎ. ఎస్ ఐ ఎస్‌బో లేక ఇతర అనుభవమున్నచో ప్రాధాన్యత.

VI అడ్మినిస్ట్రేషన్

ఎ. ఒక అక్కౌంటెంట్. జీతము రు. 270-15-435-ఇబి-20-575. అర్హతలు: సెంట్రల్ గవర్నమెంట్ రూల్స్, సి. పి. ఎడ్, రూల్స్, పి. డబ్ల్యు. డి. కోడ్, పి. డబ్ల్యు. అక్కౌంట్సు కోడ్, అక్కౌంట్సు కోడ్‌లో ప్రాథమిక మరియు అనుబంధ రూల్స్ విషయాలలో తగినంత విజ్ఞానముతో గ్రాడ్యుయేట్. నబర్డినేట్ అక్కౌంట్సుసర్వీసు, కాస్టింగ్ మొదలైన అక్కౌంటింగ్ పరీక్షలో ఉత్తీర్ణులై యుండవలెను.

బి. ఒక అసిస్టెంట్ అక్కౌంటెంట్ (స్టోర్స్) జీతము: రు. 180-10-290-ఇబి-15-380-ఇబి-15-440. అర్హతలు: బిజినెస్ ఆర్గనైజేషన్‌లో, లేక ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్‌లో, లేక ప్రభుత్వ అక్కౌంట్సులో. అక్కౌంట్సు నిర్వహించుటలో మూడు సంవత్సరముల అనుభవముతో గ్రాడ్యుయేట్ అక్కౌంటెన్సీ. బుక్ కీపింగ్‌లో జ్ఞానము. కాస్ట్ అక్కౌంట్సు పరీక్షలలో, లేక ప్రభుత్వ అక్కౌంట్ల పరీక్షలలో సర్టిఫికేట్ కోరబడుచున్నది.

సి. ఒక మెకానిక్ గ్రేడ్ "ఎ" (మెటీరియల్ హాండ్లింగ్) జీతము: రు. 180-10-230- ఇబి-15-820. అర్హతలు: మెకానికల్ ఎక్విప్‌మెంట్ మరియు మిషనరీలలో, అయిదు సంవత్సరముల హాండ్లింగ్ మరియు ఎరెక్షన్ అనుభవముతో గ్రేడ్ మెకానిక్సులో ఇన్‌స్ట్రుమెంట్ క్రైటింగ్ మెటీరియల్‌లో గ్రేడ్ సర్టిఫికెట్ యాంత్రికులకు.

డి. ముగ్గురు జూనియర్ సైనోగ్రాఫర్స్. జీతము: రు. 130-5-160-8-200- ఇబి-8-250 - ఇబి-9-280-10-300 అర్హతలు: సివిల్ సమరుకు షార్ట్‌హాండ్‌లో 100 మాటలు, టైప్‌లో 40 మాటల చొప్పున వేగముతో మెట్రిక్యులేట్‌వో - టైపిస్ట్/సైనోగ్రాఫర్‌గా రెండు సంవత్సరముల అనుభవము.

ఇ. ఒక రిసెప్షనిస్ట్. జీతము: రు. 130-5-160-8-200 ఇబి-8-256-8-280-10-300.

అర్హతలు: రిసెప్షనిస్ట్‌గా ఒక సంవత్సరం అనుభవంతో గ్రాడ్యుయేట్ అయివుండి మంచి శారీర సౌష్ఠవం కలిగియుండవలెను ఏవి ఎక్స్ టెలిఫోన్స్‌ను ఆపరేట్ చేయుటలో నిష్ణాతమన్నచో ప్రాముఖ్యత.

ఎఫ్ ఒక కేర్‌టేకర్: జీతము: రు. 210-10-290-15-320- ఇబి-15-425 అర్హతలు: ప్రముఖ హాస్టల్‌లో లేక గెస్ట్ హౌస్‌లో. స్టాఫ్ హాస్టల్‌లో రెస్పెక్టబుల్ రెసిడెన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్లు అయిన పై వాటిలో మేనేజర్/కేర్‌టేకర్‌గా అయిదు సంవత్సరముల అనుభవంతో మెట్రిక్యులేట్. మంచి ఆరోగ్యము. చురుకయిన అలవాట్లు యుండవలెను.

VII ఎస్టేట్ మెయిన్‌టి నెన్స్

ఎ. ఒక అసిస్టెంట్ ఫోర్‌మెన్. జీతము 250-10-290-15-380-ఇబి-15-470 అర్హతలు ఎలక్ట్రికల్/మెకానికల్ షాప్స్‌లో మూడు సంవత్సరముల అనుభవంతో మెకానికల్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా.

బి. ముగ్గురు మెకానిక్ గ్రేడ్ "ఏ" జీతము: రు. 180-10-290-ఇబి-15-320, అర్హతలు: లైన్‌లో మూడు సంవత్సరములు అనుభవమున్నట్టుగా బి.టి.ఐ నుంచి క్రేడ్ సర్టిఫికెట్. మెట్రిక్యులేట్‌తో మంచి సాధారణ విద్యాయోగ్యతలు.

సి. ఇద్దరు మెకానిక్ గ్రేడ్ "సి"(కార్పెంటరీ) జీతము: రు. 110-3-131-4-143 ఇబి-4-155 అర్హతలు: లైన్‌లో మూడు సంవత్సరముల అనుభవమున్నట్టుగా బి.టి.ఐ నుంచి క్రేడ్ సర్టిఫికేట్. మంచి సాధారణ విద్యాయోగ్యతలతో మెట్రిక్యులేట్.

డి. 18 మెకానిక్ గ్రేడ్ "సి" (ఎలక్ట్రీషియన్) జీతము: రు. 110-3-131-4-143-ఇబి-4-155.

అర్హతలు: గ్రేడ్ I కాంపిటెన్సీ సర్టిఫికెట్‌తో మూడు సంవత్సరముల అనుభవము. లేక గ్రేడ్ II కాంపిటెన్సీ సర్టిఫికేట్‌తో అయిదు సంవత్సరముల అనుభవంతో. మంచి సాధారణ యోగ్యత విజ్ఞానంతో మెట్రిక్యులేట్.

ఇ. 8 వండ్ డ్రైవర్లు జీతము: రు. 110-3-131-4-143-ఇబి-4-155. అర్హతలు: ఎలక్ట్రీషియన్‌గా గ్రేడ్ I కాంపిటెన్సీ సర్టిఫికేట్, పంపింగ్ మిషనరీలో విద్యావిజ్ఞానం. యోగ్యతలు: పంపింగ్ ప్లాంట్ ఆపరేషన్‌లో అయిదు సంవత్సరముల అనుభవము.

ఎఫ్. ఇద్దరు డ్రస్సర్స్‌మెన్‌లు (సివిల్) జీతం: రు. 150-5-175-6-205-ఇబి-7-240. అర్హతలు: సివిల్ డ్రస్సర్స్‌మెన్‌షిప్‌లో డిప్లొమాతో మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమగు పరీక్ష. ప్రభుత్వ డ్రాయింగ్ డిపార్ట్‌మెంట్ ఆఫీసులోగాని లేదా కన్‌స్ట్రక్షన్ అండర్ టేకింగ్‌లోగాని డ్రాయింగ్/డిజైన్‌లో మూడు సంవత్సరాల అనుభవం.

జి. ఇద్దరు హార్టికల్చర్ అసిస్టెంట్లు. జీతం: రు. 130-5-160-8-200-ఇబి-250-ఇబి-8-280-10-300.

అర్హతలు: మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమగు పరీక్ష మరియు హార్టికల్చరల్ పనిలో మూడు సంవత్సరాల అనుభవం: తర్ఫర్ చేసుట మరియు తోటల పెంపకం మరియు నర్సరీలను అభివృద్ధి చేయడం మున్నగునవి. హార్టికల్చర్ కోర్సులో సర్టిఫికెట్ వాంఛనీయం.

రిజర్వేషన్: తూర్పు పాకిస్తాన్ నుంచి తొలగించబడిన ప్రభుత్వోద్యోగులకు; షెడ్యూల్డు కులాలు/తెగల వారికి కేంద్ర ప్రభుత్వ రూల్సు ప్రకారం 50 శాతం స్థానాలు రిజర్వుచేయబడినవి.

వయస్సు: ఎస్. నం. iii (ఏ),iii (బి) ఉద్యోగాలకు సాధారణంగా 40 సంవత్సరాలకు మించరాదు. ఎస్. నం. i (ఏ), i (బి), i (సి), ii (ఏ), ii (బి), ii (సి), ii (ఇ), iv (ఏ), iv (డి), v, vi (ఏ), vi (బి), vi (సి), vi (ఎఫ్), vii (ఏ), vii(బి),లకు 35 సంవత్సరాలు) ఎస్.నం i(డి), ii (డి), ii (ఎఫ్), iii (డి), iv (బి), vi (డి), vi (ఇ), vii (ఎఫ్), vii (జి), లకు 30 సంవత్సరాలు. తక్కిన వాటికి 25 సంవత్సరాలు. కనీసంత అనుభవంతో వున్న అభ్యర్థులకు అర్హతలు/వయోపరిమితి సడలింపబడుతుంది. మరియు ఎక్కువ ప్రారంభ జీతం ఇవ్వబడుతుంది. వివరాలతో దరఖాస్తు ఫారములను రిజిస్ట్రార్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హౌజ్ ఖాస్, న్యూఢిల్లీ-16 అన్న చిరునామాకు స్వదస్తూరి నామా కలిగిన 9"×4" సైజు కవరున పంపి పొందవచ్చును. అయితే దరఖాస్తు ఫారమునకు రిక్వెజిషన్‌ను పంపే కవరుపై ".....ఉద్యోగానికి దరఖాస్తుఫారమునకు రిక్వెస్టు" అని వ్రాయాలి.

DA-35(131)/65

ప్రజలకు సక్రమంగా ఆహారధాన్యాల పంపిణీ

పంచాయతీల, జిల్లా పరిషత్తుల అధికారులు సహకరించాలని శ్రీ సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

పూనా, ఫిబ్రవరి 8—

ప్రజలకు ఆహారధాన్యాలు సక్రమంగా పంపిణీ అయ్యేటట్టు చూడడంలో చిత్తశుద్ధితో ప్రభుత్వానికి సహకరించాలని పంచాయతీల, జిల్లా పరిషత్తుల అధికారులను కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం కోరారు.

పూనా జిల్లాలో సర్వీజినికి గురిఅయిన గ్రామాలలోని సహాయ కార్యక్రమాలను పరిశీలించిన సందర్భంలో నిన్న శ్రీ సుబ్రహ్మణ్యం ఆ గ్రామాల ప్రజల సమస్యలను వింటూ మాట్లాడుతూ ప్రజల కష్టాలను నివారించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమశక్తి కొద్దీ యత్నించగలవన్నారు.

ఈఏడాది అనావృష్టివల్ల దేశంలో పెక్కు ప్రాంతాలు దెబ్బతిన్నవని ఆయన చెప్పారు.

ప్రస్తుత క్లిష్టపరిస్థితిని అధిగమించడానికి విదేశాల నుంచి ముఖ్యంగా అమెరికానుంచి గోధుమ, మైలోవంటి ఆహారధాన్యాల దిగుమతి జరగగలదని కేంద్రమంత్రి చెప్పారు.

అనావృష్టికి గురైన గ్రామాలలోని వారికి పశువులు కిల్లింపడంతోపాటు వారుపశువులదేసే చోట్ల ఆహార పదార్థాలు కూడా అందకయ్యగలరని శ్రీ సుబ్రహ్మణ్యం చెబుతూ, పిల్లల పట్ల, పోషకాహారం అవసరమైన గర్భవతులపట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధవహించగలదన్నారు.

చౌకదుకాణాల ద్వారా సరకుల సరఫరా

శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న పూనాలో పత్రికా ప్రతినిధులు సమావేశంలో ప్రసంగిస్తూ కరవుపరిస్థితిని కొంత కాలాని కొకసారి హెచ్చించే అవసరాన్ని తప్పించడానికైనా నిత్యావసర వస్తువులను చౌక దుకాణాల ద్వారా అందించే పథకంపై త్వరలో నిర్ణయం జరగగలదన్నారు.

ధరలను అదుపులో పెట్టడానికి ప్రభుత్వం పెక్కు పథకాలను పరిశీలిస్తున్నదని, అయితే వాటిని ఇపుడు వివరించడం సాధ్యం కాదని అయన అన్నారు.

ఒక ప్రశ్నకు శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ ఆహార ధాన్యాల వాణిజ్యాన్ని స్వేచ్ఛగా విడిచిపెడితే చాలా చిక్కులున్నవని, దీనివల్ల అక్రమ లాభార్జన సరకులు నిల్వచేయడం పెరిగిపోగలవని అన్నారు.

గాంధీజీ శత జయంత్యుత్సవం

సాంఘిక సేవ ఉపసంఘం

జైపూర్‌లో 11 న సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8 — గాంధీ శత జయంత్యుత్సవ జాతీయ కమిటీలోని సాంఘిక సేవ కార్యక్రమాల ఉప సంఘం ఈ నెల 11వ తేదీన జైపూర్‌లో సమావేశం కాగలదని, సర్వోదయ నాయకులు శ్రీ సి.వి. వారి నిన్న ఇక్కడ ప్రకటించారు.

20 మంది సభ్యులుగల జాతీయ కమిటీకి శ్రీ దుర్గాదేశాయ్ అధ్యక్షులు, ఈ కమిటీ సభ్యులలో శ్రీ ఆర్. ఆర్. దివాకర్, శ్రీ ప్రభాకర్‌జీ, శ్రీమతి యశోదర దాసప్ప, మద్రాసు, గుజరాత్‌ల ముఖ్యమంత్రులు ముఖ్యులు.

శ్రీ ఎం. సి. చాగ్లా

రాజ్యసభ నాయకుడుగా కొనసాగవచ్చునట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—రాజ్యసభ నాయకుడుగా విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా కొనసాగవచ్చునని నేడిక్కడ తెలియవచ్చింది.

కొత్త ప్రభుత్వం ఏర్పడినందువల్ల శ్రీ చాగ్లాను రాజ్యసభకు తిరిగి నామినేట్ చేయవలసివుంది.

లోకసభ నాయకుని చేయను ప్రధాని ఇందిరా గాంధీ త్వరలో స్పీకర్‌కు తెలియజేయవచ్చునని అనుకుంటున్నారు.

మంత్రిమండలి సభ్యులకు రెండు సభలలోను అక్షరక్రమం ప్రకారం సీట్లను ఏర్పాటుచేస్తారు.

భారత మితవాద కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్ ఏ. డాంగే ఫిబ్రవరి ఆరవ తేదీ సాయంకాలం జరిగిన సభలో మాట్లాడుతూ ఇప్పటి ఆహారపు కొరతకు తీర్చడానికి కేంద్ర ప్రభుత్వ విధానంలో విప్లవాత్మకమయిన మార్పు అవసరమని చెప్పినట్టు క్వీలన్ వార్త.

దేశవ్యాప్తంగా ఒకే ఆహార విధానం

—శ్రీ కృష్ణమీనన్ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—

జాతీయ స్థాయిలో దేశమంతటికీ ఒకే అహార విధానాన్ని ఏర్పాటుచేయగల అధికారాన్ని పార్లమెంటు ప్రభుత్వానికి ఇవ్వాలని శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు విజ్ఞప్తి చేశారు.

"కేరళ కోసం బియ్యం పొదుపు" అనే నినాదం మాత్రమే పనసపండ్లు తినగలరని శ్రీ మీనన్ అన్నారు.

ఆహారపు అలవాట్లను మార్చుకొనవలసి వస్తే కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసిన పద్ధతిని ప్రస్తావించి ఈ మార్పును ప్రభుత్వం చేయగలిగివ్వాలని అనునన అన్నారు. గోధుమలతో వంటచేసుకోవడమే కేరళ ప్రజలకు తెలియదని, అదీగాక గోధుమాహారం వారికి యిచ్చదని అంటూ ప్రభుత్వం స్వంతంగా పిండాలు తెరచి గోధుమలను రొట్టెలుగా మార్చి పంపిణ

ఆర్థికరంగంలో ఇండో-పాక్ సహకారం

భారత ఉపఖండంలో శాంతి సుస్థిరతకు దోహదకారి కాగలదని ఇందిర అభిభాషణ

న్యూయార్క్, ఫిబ్రవరి 7 —

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఆర్థిక సహకారం ఉపఖండంలో శాంతి సుస్థిరతకు ఒక విధమైన హామీ కాగలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడొక టెలివిజన్ ఇంటర్వ్యూలో చెప్పారు.

ప్రధాని పదవిని స్వీకరించినతర్వాత అమెరికన్ టెలివిజన్‌లో మొట్టమొదటి ఇంటర్వ్యూలో ఇండియా - పాకిస్తాన్ వివాదం శాంతియుతంగా పరిష్కారం కాగలదని మీరు భావిస్తున్నారా అని ప్రశ్నించగా "తాష్కెంట్ ఒప్పందం అందుకు తొలిచర్యఅని భావిస్తున్నాను" అని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

ఈ వాతావరణాన్ని రెండుదేశాల మధ్య ఇతోధిక ఆర్థిక సహకారానికి విస్తరింపజేయగలిగిన పక్షంలో అది ఉపఖండంలో శాంతి స్థాపనకు హామీ కాగలదని తాను భావిస్తున్నానని ఆమె అన్నారు.

ప్రశ్న: దేశవిభజన దురదృష్టకరమని మీరు భావిస్తున్నారా?

శ్రీమతి ఇందిర: దురదృష్టకరమనే భావిస్తున్నాను. అయితే దాన్ని గురించి ఇప్పుడు తీర్పుచెప్పడం కష్టం, ఎందువల్లనంటే ఆ కాలంలో ఇక స్వాతంత్ర్యం ఎన్నడూరాదని, అంతఃకలహాలలో దేశం మరింత బలహీనమౌతుందని భావించడం జరిగింది.

"తన అంగవైకల్యాన్ని ఎవరూ కోరుకొనరని అయితే జీవించడానికి అదిఒక్కటే మార్గమని డాక్టర్ చెప్పినప్పుడు దానికి అంగీకరిస్తామని అభావంతోనే అప్పుడు అంగీకరించడం జరిగినది".

ప్రపంచ వ్యవహారాలలో ఇండియాపాత్ర

ప్రపంచ వ్యవహారాలలో భవిష్యత్తులో ఇండియా పాత్రను గురించి ప్రశ్నించగా వివిధ దేశాలమధ్య అవగాహనకు ప్రమంచంలో శాంతి, స్నేహాలకు తోడ్పడే రీతిలో ఇకముందు కూడా వ్యవహరిస్తుందని ఆమె అన్నారు.

శాంతి మా ఆదర్శం మాత్రమేగాక అవసరార్థిత్య అది అవసరమని ఇండియా భావిస్తున్నదని ఆమె అన్నారు.

ఆసియాలో పెక్కు దేశాలు ఇంకా వెనుకబడే వున్నవని. తమ ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి వాటి వనరులన్నింటినీ వినియోగించడం అవసరమని, శాంతికి ఏమాత్రం భంగం వాటిల్లినా వాటిఅభివృద్ధి దెబ్బతినగలదని ఆమె అన్నారు.

వియత్నాం సమస్యపై ఆసియన్ నాయకుల వైఖరి

వియత్నాం యుద్ధంపై ఆసియన్ నాయకుల వైఖరినిగురించివర్ణించగాఅదిమొత్తం ఆసియాలో శాంతికి ప్రమాదకరం కాబట్టి ఆందోళన చెందుతున్నామని, ఆ యుద్ధం విస్తరించిన పక్షంలో అది ప్రతి ఒక్కరికీ ప్రమాదకరమని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

రష్యాతో ఇండియా సంబంధాలు

రష్యాతో ఇండియా సంబంధాలను గురించి, రెండు దేశాలమధ్య ఆర్థిక సహకారాన్ని గురించి ప్రశ్నించగా అమెరికా ప్రయోజనాలకు వ్యతిరేకంగా తాము ఏమీ చేయడం లేదని ఆమె బదులుచెప్పారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య టెలిఫోన్ లింక్

ఎనిమిదవ తేదీనుంచి పునరుద్ధరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 — ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య టంక్ టెలిఫోన్ సంబంధాలు నేడు పునరుద్ధరించబడినవి.

ఇండో-పాకిస్తాన్ పోరాటం సందర్భంలో లాహోర్-అమృతసర్‌ల మధ్య వెబ్బతిన్న టెలిఫోన్ లైన్లను మరమ్మతు చేసి నేడు పునరుద్ధరించారు.

అంతర్జాతీయ సరిహద్దుకు అవల మరమ్మతులను భారత తంతి, తపాలాశాఖకు చెందిన సాంకేతిక సిబ్బంది పూర్తిచేశారు.

తూర్పు రంగంలో కలకత్తా తంతి, తపాలా శాఖోద్యోగులు తూర్పు పాకిస్తాన్ అధికారులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపారు.

తూర్పుపాకిస్తాన్ టెలిఫోన్ సంబంధాలను పునరుద్ధరించడానికి కలకత్తా అధికారులు విరిక్షిస్తున్నారు.

టెలిఫోన్ సంబంధాలను పునరుద్ధరించవలసిందిగా కోరుతూ సిబ్బందికి ఆదేశాలు పంపవలసిందిగా భారత తంతి, తపాలాశాఖ అధికారులు పాకిస్తాన్ ప్రభుత్వానికి మూడవ టెలిగ్రాం పంపారు.

ఎన్నాకుళం సమీపంలో అయిదుగురు విద్యార్థుల అరెస్టు

ఎన్నాకుళం సమీపంలోని త్రివునితర గ్రామాలలో నిన్న జరిగిన సంఘటనల సందర్భంలో పోలీసులు అయిదుగురు విద్యార్థులను అరెస్టుచేసి జైలుపెట్టారు.

ఉత్తరకచార్‌లో నాగవిద్రోహుల దాడి

మారణాయుధాలతో కాల్పులు

షిల్లాంగ్, ఫిబ్రవరి 7—

అస్సాంలోని యునైటెడ్ మికిర్ ఉత్తర కచార్‌హిల్ జిల్లాలో భారత గస్తీదళంపై రెండు వందలమంది సాయుధ నాగవిద్రోహులు దాడిజరపారని అధికార వర్గాలవారు నేటి రాత్రి తెలియచేశారు.

ఈ దాడిలో నాగవిద్రోహులు మెషీన్‌గన్స్ మూడు అంగుళాల మోర్టార్లు రైఫిల్స్ ఉపయోగించారు.

కాల్పులు నేడు ఇంకా కొనసాగుతున్నాయి.

ఉభయులకు సంభవించిన నష్టాలు ఇంకా తెలియలేదు. నాగా విద్రోహులకు తీవ్రంగా నష్టం సంభవించినట్టు తెలుస్తున్నది. దాడి జరిగిన ప్రాంతానికి భారీఎత్తున గస్తీదళాలను పంపడం జరిగింది. దట్టమైన అడవులలో దాగుకొని విద్రోహులు కాల్పులు కొనసాగిస్తున్నట్టుగా తెలుస్తున్నది. అయితే దాడి జరుగుతున్న ప్రాంతాన్ని భద్రతా దృష్ట్యా తెలియచేయడం జరగలేదు.

అస్సాం, నాగాలాండ్ మి సరిహద్దులలోని గోలాఘాట్ సబ్‌డివిజన్‌లో గత కొద్దిరోజులుగా కొద్దిమంది సాయుధ నాగవిద్రోహుల గుంపులు మసలుతున్నట్టు కనుగొనడం జరిగింది.

గత నెలలో ఏడవతేదీన యునైటెడ్ మికిర్-ఉత్తరకచార్‌హిల్ జిల్లాలోని థింగ్‌జీ పోలీసుగస్తీకేంద్రంపై అయిదువందలమంది సాయుధ నాగవిద్రోహులు దాడిచేశారు.

ఉభయవర్గాలు కాల్పులు జరిపిన తరువాత అస్సాం పోలీసుదళంలోని ముగ్గురు మరణించారు. అయిదుగురికి గాయాలు అయినాయి. నాగవిద్రోహులకు తీవ్రంగా నష్టం సంభవించినట్టు తెలుస్తున్నది.

గత నెలలో పదవతేదీన వైకి పోలీసు గస్తీ కేంద్రంపై కూడా నాగవిద్రోహులు కాల్పులు జరిపారు.

విద్యాగర్ నాగభూమి సరిహద్దు ప్రాంతాలలో పనిచేస్తున్న అయిదుగురు కార్మికులను గత నెల 27వ తేదీన నాగవిద్రోహులు ఎత్తుకుని పోయారు. ఒక కలప అడితీకి కూడా వీరు నిప్పు పెట్టారు. అపహరించిన కార్మికులలో ముగ్గురిని విడుదల చేశారు. మిగిలిన ఇద్దరికి సణం ఇస్తేనేగాని విడుదలచేయమన్నారు.

గత నాలుగవ తేదీన టుండింగ్-పల్చార్ ప్యాసింజరు రైలు ప్రమాదానికి విద్రోహ చర్య కారణమని ఉన్నతాధికారవర్గంద్వారా నేడు తెలియవచ్చింది.

ఫ్యూజ్‌వైర్, ప్రేలుడు పదార్థాలు ప్రమాదం జరిగిన ప్రాంతంలో కన్పించాయని ఆయన అన్నారు. ఇంతవరకు ఎట్టి అరెస్టు జరుగలేదు.

ప్రమాదంలో ఇంజను రెండు బోగీలు పట్టాలుతప్పాయి. ఎట్టి నష్టాలు సంభవించలేదు.

ఉపాధ్యాయుల శిక్షణకు ప్రాధాన్యం

శ్రీమతి వైలెట్ ఆల్వా సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—దేశంలో విద్యా విధానం, కార్యక్రమం జయప్రదం కావాలంటే ఉపాధ్యాయుల శిక్షణ పథకానికి అధిక ప్రాధాన్య మివ్వాలని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ శ్రీమతి వైలెట్ ఆల్వా నేడు సూచించారు.

భారతీయ మహిళా విద్యాసమితిలో ఎనిమిదవ వార్షిక సమావేశానికి ఆమె ప్రారంభోత్సవం చేస్తూ ఎక్కువగా స్కూళ్ళు ప్రారంభిస్తూ శిక్షణపొందిన ఉపాధ్యాయులు లేకపోవడం విద్యారంగానికి ప్రమాదకరమన్నారు.

బాల బాలికలలో సత్ప్రవర్తన కలిగించడానికి వీలుగా ఉపాధ్యాయులకు సరైన శిక్షణ ఏయేరంగాలలోనూ కూడా వారికిసముచిత స్థానమివ్వాలని, వారికి ఉద్యోగ విషయంలో భద్రత కూడా అవసరమని ఆమె అన్నారు.

మంత్రుల స్థాయీ సమావేశానికి అజెండా

కేంద్ర మంత్రివర్గ అత్యవసర సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—తాష్కెంట్ ప్రకటనను గురించి చర్చించడానికి ఉద్దేశించిన మంత్రుల స్థాయీ సమావేశానికి పాకిస్తాన్ ఇటీవల సూచించిన ఆరుసూత్రాల అజెండాను గురించి కేంద్ర మంత్రివర్గం అత్యవసర సంఘం నేడు పరిశీలించినట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్ ప్రతిపాదనపై కేంద్రప్రభుత్వం తన అభిప్రాయాలను కరాచీకి ఇంకా తెలియజేయవలసి వున్నది.

ఈ విషయమై పాకిస్తాన్ ప్రభుత్వంతో మరింత చర్చలు జరుపవలసిందిగా కరాచీలోని భారత హైకమిషనర్‌ను కోరినట్టు తెలుస్తున్నది.

అయూబ్‌తో చర్చలకు కేవల్ సింగ్ లర్కానా పయనం

కరాచీ, ఫిబ్రవరి 7— పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌తో చర్చలకు భారత హైకమిషనర్ శ్రీ కేవల్‌సింగ్ నేడిక్కడ నుంచి బయలుదేరి ఇక్కడకు వందమైళ్ళ దూరంలోవున్న లర్కానా వెళ్ళారు.

ఇండో-పాకిస్తాన్ మంత్రుల స్థాయీ సమావేశాన్నిగురించి తన ప్రభుత్వంతో సంప్రతింపులకు నేడు న్యూఢిల్లీ వెళ్ళవలసి వుంది. కాని, ఆ ప్రయాణాన్ని రద్దుచేసుకొని శ్రీ సింగ్ లర్కానా వెళ్ళారు.

ఇండియా, పాకిస్తాన్‌ల విమానయానాలు

ఉభయదేశాల అంగీకారం

కరాచీ, ఫిబ్రవరి 7— గురువారం నుంచి ఉభయ దేశాలమీదుగా విమాన ప్రయాణాలకు ఇండియా, పాకిస్తాన్‌లు సూత్రప్రాయంగా అంగీకరించినట్టు నేడిక్కడ ప్రకటించారు.

గత సెప్టెంబర్‌లో రద్దువరచిన ఢాకాకరాచీ ప్రయాణాన్ని పునరుద్ధరించాలని పాకిస్తాన్ కోరింది.

ఎయిర్ మార్షల్ అస్గర్ ఖాన్ విలేకరులతో పై అంశాన్ని తెలియజేశారు.

జైపూర్ మహాసభ

ఆహార సమస్యపై ప్రధానంగా చర్చ

తాష్కెంట్ ఒప్పందంపై కూడా అధికార తీర్మానం ప్రతిపాదన జరుగనున్నట్టు వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—

రేపే 10 వ తేదీ నుంచి జైపూర్‌లో జరుగనున్న కాంగ్రెసు 70 వ మహాసభలో ఆహార పరిస్థితి, తాష్కెంట్ ఒప్పందం ప్రధాన చర్చనీయాంశాలు కాగలవు.

ఈ రెండు సమస్యలపైన మహాసభలో అధికార తీర్మానాల ప్రతిపాదన జరుగుతుంది. ఈ తీర్మానాల ముసాయిదాలను ఈ నెల 9 వ తేదీన కాంగ్రెస్ కార్యవర్గం జయపూర్‌లో సమావేశమై పరిశీలిస్తుంది. 10, 11 తేదీలలో విషయ నిర్ణయ సభలో 12వ తేదీన కాంగ్రెస్ మహాసభలో ఈతీర్మానాలపై చర్చలు జరుగుతాయి.

ఈ రెండు తీర్మానాలుకాక అంతర్జాతీయ పరిస్థితి, ఆహారసమస్య, గాంధీజీ శతజయంత్యుత్సవ సన్నాహాలపై మూడు తీర్మానాలపై పరిశీలన జరుగవచ్చునని తెలుస్తున్నది.

ఇండో-పాక్ సంబంధాల తీర్మానంపై జరిగే చర్చలో ప్రధాని ఇందిరా గాంధి జోక్యంకల్గించుకొని, తాష్కెంట్ ఒప్పందం అమలులో కాంగ్రెసు వాదులు ప్రజల సహకారానికై అభ్యర్థించవచ్చునని తెలుస్తున్నది.

తాష్కెంట్ ఒప్పందాన్ని ఆమోదిస్తూ కాంగ్రెసు కార్యవర్గం జనవరి 13 వ తేదీన ఆమోదించినా, ఈ సమస్యపై అధికార తీర్మానం రావడంవల్ల కాంగ్రెసు వాదులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి అవకాశం కలుగుతుంది. ఈ తీర్మానాన్ని విదేశాంగ మంత్రి స్వర్ణసింగ్ ప్రతిపాదిస్తారు. చర్చలో జోక్యం కల్గించుకొని ప్రధాని ఇందిర ప్రసంగిస్తారు.

ఆహార సమస్యపై తీర్మానం

ఆహార సమస్యపై ప్రతిపాదించే అధికార తీర్మానం కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సమస్యాపరిష్కారానికై ప్రభుత్వం గైకొనగల చర్యలను సూచనగా తెలియజేస్తారు.

యు.పి.బీహార్‌లలో రేషనింగ్‌ను అమలు పరచాలని, ప్రభుత్వంచే గుర్తదారీ ధాన్య సేకరణ అవసరమన్నభావం ఇప్పటి కాంగ్రెసు ప్రముఖులలో కన్పిస్తున్నది.

రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలఅధ్యక్షులు సమావేశాలకు హాజరౌతున్న అవకాశాన్ని పురస్కరించుకొని పార్టీలో సమైక్యసాధనకు సంబంధించిన అంశాలపై కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ వీరితో చర్చలు జరుపుతారు.

యు.పి.కాంగ్రెసు వర్గాలలో సమైక్యసాధనకు తాను గైకొన్నచర్చలపై ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీ కామరాజ్‌కు నివేదిక సమర్పించ గలరని తెలుస్తున్నది.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్, ప్రధాని, ఇందిర, ఇతర ప్రముఖ నాయకులు 9వ తేదీన విమానంలో జైపూరువస్తారు.

9వ తేదీ వుదయం, సాయంత్రంకూడా కార్యవర్గసమావేశాలు 10వ తేదీ ఉదయం పతాకావిష్కరణ, 9-30కు ఎ. ఐ. సి. సి. సమావేశం అ తరువాత విషయ నిర్ణయ సభ సమావేశం 11వ తేదీన ఉదయం మధ్యాహ్నం విషయ నిర్ణయ సభ సమావేశాలు, 12వ తేదీన బహిరంగ సమావేశం జరుగుతుంది.

అవసరమైతే బహిరంగ సమావేశం 13వ తేదీనకూడా జరుగుతుంది.

'పార్టీలో సమైక్యం ఏకైకధ్యేయంకావాలి'

కాంగ్రెస్ కార్యకర్తలకు కామరాజ్ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7—

కాంగ్రెసు వాదులు తమ విభేదాలను విస్మరించి, శ్రీ నెహ్రూ అనంతరం శ్రీ శాస్త్రి నాయకత్వం క్రింద సమైక్యంగా విలసిస్తేనే, ఇప్పుడు శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన ఏమైక్యంగా విలవాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఉద్బోధించారు.

కాంగ్రెస్ విర్వహిస్తున్న ఎకనామిక్ రివ్యూ అనే పత్రిక ప్రత్యేక సంచికకువంపిన సందేశంలో శ్రీ కామరాజ్ పై ఉద్బోధ చేశారు. జనరల్ ఎన్నికలు ఇక సంవత్సరం మాత్రమే ఉన్నవనీ, ఈ ఎన్నికలు సమీపిస్తున్నకొంది దేశనాయకత్వానికై పోరాటం తీవ్రతరం కాగలదని, ఎన్నికలలో కాంగ్రెసు విజయాన్ని సాధించాలంటే సమైక్యం ప్రధానావసరమని ఆయన స్పష్టంచేశారు.

అహార సమస్య అత్యంత తీవ్రంగా పరిశీలించవలసిన సమస్యఅని, ఈ సమస్యా పరిష్కారంలో ఇంకెంతమాత్రం జాప్యానికి అవకాశంలేదని, ఈ సమస్యా పరిష్కారానికి అన్ని రాజకీయపక్షాల సహకారాన్ని కోరవలసి వున్నదని ఆయన అన్నారు.

ఇండో-పాక్ ఘర్షణ

పాకిస్తాన్‌తో జరిగిన పోరాటాన్ని ఇక గత విషయంగా పరిగణించి, యుద్ధంవల్ల ఉభయదేశాలకు తగిలిన గాయాలను మాన్పుకోవాలని ఆయన అన్నారు.

తాష్కెంట్ ప్రకటనలో గర్భితంగావున్న స్వర్ణసింగ్ శాస్త్రి వాగ్దానాన్ని అక్షరాలా పాటించాలని,దీనివల్ల ఉభయదేశాలు తమతమ ఇష్టపథాలలో అభివృద్ధిచెందడానికి అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.

ప్రధాని ఇందిర సందేశం

ఈ సంచికకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సందేశాన్ని పంపుతూ కాంగ్రెస్ వాదులు రాజకీయ లక్ష్యాలకు మరింత స్పష్టమయిన నిర్వచనం అవసరమని, ఆర్థిక, సాంఘిక పోకడలను కాంగ్రెసువాదులు సమగ్రంగా అవగాహన చేసుకొనాలని, సైద్ధాంతిక దృష్టిని, అత్యయిక భావాన్ని అలవరచుకోవాలని అన్నారు.

ఇది సాధ్యమైనప్పుడే దేశం, ప్రజలు ముందడుగు వేయడం జరుగుతుందని, ప్రపంచంలోని పెద్ద ప్రజాస్వామ్య పార్టీలలో కాంగ్రెసు ఇప్పటికే చీకటిగా వున్నదని దీనితోపాటు ఆధునిక యౌవనాదృష్టిని, జాతీయ దృక్పథాన్ని పెంపొందించుకొనడం అవసరమని ఆమె అన్నారు.

"ఈ దేశంలో ప్రజాస్వామ్య, సోషలిస్టు విధానాలకు రూపురేఖలు దిద్దినది. అమలు చేస్తున్నది. పరిరక్షిస్తున్నది కాంగ్రెస్‌పార్టీయే పార్టీవిధానాలు, దృక్పథం కూలంకషమైన చర్చల అనంతరమే నిర్ణయింపబడడం సర్వసాధారణం. సమగ్రచర్చల అనంతరం జరిగిన ఈ నిర్ణయాలను సవాలు చేయడం, లేక శంకించడం అన్న దోరణులు రానున్న కొద్ది నెలలోను తలఎత్తితే వాటిని ఎదుర్కొనవలసిన ఆవశ్యకతను మనం నిరంతరం దృష్టిలో వుంచుకొనడం అవసరం"అని ఆమె అన్నారు.

పార్టీలో ఈక్రమశిక్షణను ఎప్పటికప్పుడు ప్రవర్ధం చేసుకొనడానికి కృషిజరగాలని, ఈక్రమశిక్షణను పార్లమెంటులో పాటించాలని ఆమె పేర్కొని, సత్సంప్రదాయాలను నెలకొల్పడంలో కాంగ్రెసు సాధించే విజయాలు దేశంలో రాజకీయ కార్యకలాపాల పోరణిని సుప్రభావితం చేయగలవని ఆమె అన్నారు.

1967 ఎన్నికలను ఆమె ప్రస్తావించి, వోటర్లలో ఎప్పటికప్పుడు తగు ప్రచారాన్ని కాంగ్రెసు వాదులు జరపాలని, ఈ కృషిని ఇంతవరకు ఉపేక్షించడం జరిగిందని ఆమె అన్నారు.

కాంగ్రెసు విస్తృతం కావాలన్నా, అభివృద్ధిచెందాలన్నా దృఢనిశ్చయంగల యువతరపు పార్టీగా రూపొందాలని, వీరే భావిదేశ నిర్మాతలని ఆమె అన్నారు.

లోకసభ నాయకత్వం సమస్యపై చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు ప్రధాని ఇందిరను రెండవసారి కలుసుకొని చర్చలు జరిపారు.

లోకసభ నాయకత్వం సమస్యపై వీరి చర్చలు జరిగినట్టు తెలుస్తున్నది. హోంమంత్రి నందా, రక్షణమంత్రి చవాన్‌కూడా ఈ చర్చలకు హాజరైనారు.

పార్లమెంటు సమావేశం

14 వ తేదీ ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి ప్రారంభోపన్యాసం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో రాష్ట్రపతి ఈనెల 14వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రారంభోపన్యాసం చేస్తారు.

తర్వాత అరగంట గడిచాక ఉభయసభలు సమావేశమై స్వర్గీయ లాల్‌బహదూర్ శాస్త్రి మృతికి సంతాపం తెలిపిన తర్వాత వాయిదా పడతాయి.

లోకసభలోను, రాజ్యసభలోను కూడ రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు మూడు నాలుగురోజులు పట్టవచ్చునని భావిస్తున్నారు.

రాష్ట్రపతి ప్రసంగంపై చర్చకు సమాధానమీయడం ప్రధాని ఇందిరా గాంధి పార్లమెంటరీ ప్రసంగాలలో తొలిపెద్ద ప్రసంగం కాగలదు.

అంతర్జాతీయ వ్యవహారాలను గురించి, తాష్కెంట్ ప్రకటనను గురించి, ఆర్థిక, ఆహార పరిస్థితుల గురించి ప్రముఖంగా చర్చలు జరిగినా ఇండియా, పాకిస్తాన్‌ల ఒప్పందంపై ప్రత్యేక తీర్మానం పరిశీలనకు రావచ్చునని భావిస్తున్నారు.

14 వ తేదీన ప్రధానితో ప్రతిపక్ష నాయకుల సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— ఫిబ్రవరి 14 వ తేదీన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొన వలసిందిగా పార్లమెంటులోని ప్రతిపక్షాల నాయకులను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా ఆహ్వానించారు.

శ్రీ ఎస్. జి. కె. రెడ్డి అమెరికా పయనం

హైదరాబాద్ జిల్లా టెలిఫోన్ మేనేజర్

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8—హైదరాబాద్ టెలిఫోన్ల జిల్లా మేనేజర్ శ్రీ ఎస్. జి. కె. రెడ్డి 13వ తేదీన అమెరికాకు బయలుదేరి వెడుతున్నారు. ఆరునెలలు యాజమాన్యానికి సంబంధించిన అంశాలలో శిక్షణ పొందుతారు.

మూడున్నర సంవత్సరాల క్రితం శ్రీ రెడ్డి ఈ జిల్లాను ప్రారంభించారు. ఆయన దక్షతతో కడు సమర్థనీయంగా కృషి చేసి విస్తరణ కార్యక్రమంలో పురోగతిని సాధించారు. ఉత్సాహంతో చురుకవగా పని చేశారు.

విజయవాడ, ఫిబ్రవరి 8—ఆంధ్రప్రదేశ్ రివల్లికన్ పార్టీ సర్వసభ్య సమావేశం ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం 8 గంటలకు విజయవాడలో జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ.వి. చిన్నయ్య తెలియజేస్తున్నారు.

జాడ తెలియని విమానం అన్వేషణకు అవరోధం

—వాతావరణం సరిగా లేని కారణంగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8—

నిన్నటినుంచి జాడతెలియకుండా పోయిన పోకర్ ఫ్రెండ్‌షిప్ విమానం కోసం భారతీయ వైమానికదళానికి, ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాలు గాలింపు జరపడానికి నేటి ఉదయం వాతావరణ పరిస్థితులు అనుకూలించలేదు.

జమ్మూ - కాశ్మీరులోను, పంజాబ్‌లోని కొన్ని ప్రాంతాలలోను ఈ ఉదయం వాతావరణం బాగాలేనందున ఈ గాలింపు ప్రారంభం కాలేదు.

జాడ తెలియని విమానాన్ని గాలించడానికి నేటి ఉదయం ఢిల్లీ నుంచి ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఒక ప్రత్యేక విమానం శ్రీనగర్‌కు బయలుదేరింది. కాని వాతావరణం అనుకూలించనందున ఆ విమానాన్ని అమృతసర్‌లో నిలిపివేశారు.

వాతావరణ పరిస్థితుల కారణంగా జాడ తెలియని విమానం కోసం గాలించడంలో భారతీయ వైమానిక దళానికి చెందిన విమానాలు, హెలికాప్టర్లు కూడా పాల్గొనలేకపోయినట్టు జమ్మూనుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

వాతావరణ పరిస్థితులు మెరుగుపడుతున్నట్టు ఈ మధ్యాహ్నం ఢిల్లీలోని ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థకు వార్త అందింది.

నేటి ఉదయం ఢిల్లీనుంచి బయలుదేరిన ప్రత్యేక విమానంలో ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన ఉన్నతోద్యోగులు, పౌర విమానయానశాఖ డైరెక్టర్ జనరల్ వున్నారు.

పాకిస్తాన్ హైకమిషన్ ప్రతినిధి ఒకరు ఈ సంఘటనను గురించి ప్రస్తావిస్తు ఈజాడ తెలియని విమానం కోసం వెదకవలసిందిగా భారత ప్రభుత్వంనుంచి పాకిస్తాన్ ప్రభుత్వానికి ఎట్టి విజ్ఞప్తి అందలేదన్నారు.

ఈ విమానం పాకిస్తాన్‌లో దిగితే ఈపాటికి తమకు దానివిగురించి తెలిసేదని ఆయన అన్నారు.

కాశ్మీర్, జమ్మూలను విడదీసే బనిహాల్ తదితర ప్రాంతాలలో మంచుకురుస్తున్నది. ఆ ప్రాంతంలో ఏమీ కనిపించడం లేదని ఇక్కడి ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థకు వర్తమానం అందింది.

కాశ్మీర్‌లోయలో కూడా వర్షాలు కురుస్తున్నవని శ్రీనగర్ నుంచి వచ్చిన వార్తలు తెలుపుకున్నవి.

జాడ తెలియని విమానం కోసం నేటి ఉదయం కాజిగూడ్, బనిహాల్ ప్రాంతాలలో జీపులలో వెళ్ళి కొందరు అన్వేషణ సాగిస్తున్నట్టు కూడా వార్త చేరింది.

కువైట్ ప్రభుత్వం పూనాలోని జాతీయ రక్షణ శాస్త్ర సంస్థలో ఉన్నత శిక్షణపొందే నిమిత్తం ఇండియాకు తన రక్షణ దళం నుంచి కేడెట్ల బృందాన్ని పంపడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నది.

హైదరాబాద్‌లో రోడ్ల విస్తరణ కార్యక్రమం

జుమ్మామసీద్ ప్రహరీకి నష్టం వాటిల్లదని కమిషనర్ హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8—రోడ్డు విస్తరణ కార్యక్రమం చేబూనినపుడు జుమ్మా మసీద్ గేట్‌నుగాని, ప్రహరీ గోడను గాని పడగొట్టడం జరుగదని నేటి కార్పొరేషన్ సమావేశంలో కమిషనర్ శ్రీ అజిత్ సింగ్ హామీ ఇచ్చారు.

అల్పసంఖ్యాక వర్గాల మత విశ్వాసాలను కార్పొరేషన్ మన్నించడంలేదని మజ్లిస్ సభ్యుడు శ్రీ సుల్తాన్ సలాలుద్దీన్ ఒవాసి విమర్శించినపుడు కమిషనర్ జోక్యం కలుగచేసికొని పై విషయం చెప్పారు.

ఈ విషయంలో కొంత మంది ముస్లిం నాయకులు చేసిన ప్రసంగాలు, పోలీసుల రిపోర్టులు తనకు తెలుసునని కొంత అసంబద్ధమైన ప్రచారం జరుగుతున్నదని కూడా తెలుసునని కమిషనర్ వివరించారు.

కార్పొరేషన్ ఈ విషయంలో ఏప్రత్యేక ముఖంగా అందించలేదని, మోసం వచ్చిందని, అందువల్ల ఆ ప్రచారాన్ని తాము విశ్వసించవలసివచ్చిందని శ్రీ సలాలుద్దీన్ మరికొందరుమజ్లిస్ సభ్యులు చెప్పారు.

రోడ్డును విస్తరణ చేసినా మసీదుకు ఎట్టినష్టం వాటిల్లదని, అది మసీదుకు 15 గజాల దూరంలో ఉంటుందని పటం సహాయంతో పత్రికా విలేఖరులకు కమిషనర్ వివరించారు.

చార్మినార్ ప్రాంతంతో సహా 73 వీధులను వెడల్పు చేయాలనే కార్యక్రమాన్ని కార్పొరేషన్ కొన్నిరోజులక్రితం చేపట్టినింది. ఎట్టి ఆక్షేపణలు ఉన్నా ప్రజలు తెలియపరచవచ్చునన్నారు.

హైదరాబాద్‌కు బస్సు ప్రయాణీకుల రద్దీ

ప్రతిరోజు 10 వేలమంది

రాకపోకలు జరుపుతున్నారట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8—ప్రతిరోజు హైదరాబాద్ నగరానికి ఆర్. టి. సి. కి చెందిన నూరు బస్సులు సుమారు పదివేలమంది ప్రయాణీకులను వివిధ జిల్లాలనుంచి తీసుకొని వస్తున్నట్టు అధికార అంచనాల ద్వారా తెలియవచ్చింది

హైదరాబాద్‌నుంచి ప్రతిరోజు బస్సులలో పదివేల మంది ప్రయాణీకులు ఇతర ప్రాంతాలకు వెళ్ళిపోతున్నారు.

ఉదయం ఆరు గంటలనుంచి, రాత్రి పది గంటలలోపుగా హైదరాబాద్‌లోని బస్సు స్టేషన్ నుంచి రోజు 105 ఆర్. టి. సి. బస్సులు వివిధ జిల్లాలకు ప్రయాణం చేస్తున్నవి. వీటిలో 17 బస్సులు విజయవాడ మీదుగా ప్రయాణం చేస్తున్నవి.

యుద్ధం సాగిస్తూనే శాంతికి అన్వేషణ

సైగాన్ నాయకులకు జాన్సన్ సలహా

దక్షిణ వియత్నాంలో సమగ్ర రాజకీయ, సాంఘిక సంస్కరణలు అవసరమని హితవు

హోనోలులూ, ఫిబ్రవరి 8—

వియత్నాంలో కమ్యూనిస్టులపై ఒకవంక యుద్ధాన్ని సాగిస్తూనే "శాంతికై అన్వేషణ" సాగించాలని, దీనితోపాటు వియత్నాం ప్రజల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి కృషి జరగాలని ప్రెసిడెంట్ జాన్సన్ దక్షిణ వియత్నాం నాయకులకు విన్న ఇక్కడ స్పష్టం చేశారు.

దక్షిణ వియత్నాం ప్రధాని కిన్‌యూవనను గుయన్ కావోకి అంగీకరించినా కమ్యూనిస్టులకు బలప్రయోగ పరిభాష తప్ప మరొకభాష అర్థంకాదని అన్నారు. శత్రువుతో ఎటువంటి చర్చలు జరగాలన్నా, ప్రాబల్య స్థానం నుంచి తాము వీటిని జరపాలని ఉభయపక్షాలవారు అంగీకరించారు.

అమెరికా, దక్షిణ వియత్నాం నాయకుల మధ్య నిన్నటి తొలిసమావేశం మూడు గంటలసేపు జరిగింది.

సైనిక, సాంఘిక, ఆర్థిక సమస్యలపై కూడా సైగాన్ ప్రభుత్వం తగు శ్రద్ధవహించగలదని తాను ఆశిస్తున్నానని, ఇది జరగని పక్షంలో అమెరికా ఎంత సహాయం చేసినా అది విప్రయోజనం కాగలదని జాన్సన్ స్పష్టంచేసినట్టు తెలుస్తున్నది.

100 మంది గెరిల్లాలు హతం

సైగాన్, ఫిబ్రవరి 8— ఇక్కడకు 55 మైళ్ళు నైఋతిగా దిన్‌టాంగ్ రాష్ట్రంలో

"మరి మూడు నెలలలో విద్యుచ్ఛక్తి కొరత పూర్తిగా తీరగలదు"

—సూళ్లూరుపేటలో శ్రీ ఎ. సి. వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కాళహస్తి, ఫిబ్రవరి 8—

మొన్న సూళ్ళూరుపేటలో ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ రానున్న రెండు లేక మూడు నెలలలోగానే విద్యుచ్ఛక్తి కొరత నివారణ జరుగగలదన్న ఆశాభావం వెలిబుచ్చారు.

సమితి అధ్యక్షులు శ్రీ వై. రామకృష్ణారెడ్డి, నెల్లూరుజిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అనం సంజీవరెడ్డి, నెల్లూరు మూవరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ జగన్మోహనరావు, డిస్ట్రిక్ట్ అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీ వేంకటాచలం, గూడూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, పంచాయతీ అధ్యక్షులు శ్రీ కె. రాజగోపాలశెట్టి తదితర ప్రముఖులు మంత్రికి స్వాగతమిచ్చి, విజ్ఞప్తులు సమర్పించారు. సూళ్ళూరుపేట పంచాయతి సమితి సర్వసభ్య సమావేశంలో శ్రీ సుబ్బారెడ్డి సమితి సభ్యుల నుద్దేశించి మాట్లాడారు.

అంతక్రితం సాంద్ర వ్యవసాయ పథకం కింద రైతులకు శిక్షణ కేంద్రం నిర్వహించారు. జిల్లా వ్యవసాయశాఖ ప్రత్యేకాధికారులు శ్రీ గోపాలకృష్ణమూర్తి, శ్రీ మాల కొండయ్య ఉపన్యసించారు.

శ్రీ రామకృష్ణారెడ్డి మంత్రికి విజ్ఞప్తి సమర్పిస్తూ ఈ తాలూకాకు అతిముఖ్యం, ప్రధానమయిన పెద్ద నీటివనరులు ప్రభుత్వం చేపట్టవలెనని, నెర్రికాలువ, పాములకాలువ అభివృద్ధి చేయనిచో తాలూకా రైతుల స్థితి బాగు పడదని, నెర్రికాలువను వంద సంవత్సరాల క్రితం మరమ్మత్తు చేశారని, దానికి తూములు కట్టవలెనని, పూడిక తీయించవలెనని చెప్పారు. తాలూకాలో రోడ్లులేవని, ప్రత్యేక గ్రాంట్లు ఇవ్వనిదే ఏమీ చేయజాలమని, సమితిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గత ఆరు నెలలుగా మెడికల్ ఆఫీసర్ లేడని వివరించారు. శ్రీ హరికోటదీవి వాసులు కడగండ్లు ఆయన వివరించి, వారికి క్రైబిల్ స్కీమ్ అమలుపరచి, ప్రత్యేకశాఖకు అప్పగించనిదే వారు మనజాలరన్నారు. తాలూకాలోని గ్రామాలకు వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి ఇవ్వడం అత్యవసరమన్నారు. సభలో శ్రీ అనం సంజీవరెడ్డికూడా ఉపన్యసించారు.

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం ఒక్కొక్క జిల్లాకు 20 లక్షలనుంచి 40 లక్షల రూపాయల వరకు నీటి పారుదల పథకం కింద ఖర్చు పెడుతున్నామని, చిన్న, మధ్యరకం ప్రాజెక్టులను కూడ నిర్మిస్తున్నామని, ఈ రెండుశాఖల ఆవశ్యకతను గుర్తించామని తప్పక రానున్న బడ్జెట్‌లో చేరుస్తామని హామీ నిచ్చారు. చతుర్థ ప్రణాళికలో ప్రతి సంవత్సరం రెండువేల గ్రామాలకు కరెంటు ఇవ్వడానికి నిశ్చయించామని, కొత్తగా రెండో సూతనంగా థర్మల్ పవర్ ప్లాంట్ స్థాపించగానే, కరెంటు మిగులులో వుండగలదని తెలియచేశారు.

మంత్రి అబిరామ్ కాటన్‌మిల్స్‌ను సందర్శించారు. మిల్లు యజమాని శ్రీ శేషలింగం చెట్టియార్ స్వాగతమిచ్చారు. పిడప శ్రీ సుబ్బారెడ్డి అక్కరపల్లి గ్రామం రోడ్‌కు శంకుస్థాపనచేసి, ఏళ్లూరు వెళ్ళారు. పంచాయతీ అధ్యక్షులు శ్రీ రంగారెడ్డి స్వాగతమిచ్చి,

అనంతపురంలో నాటక విద్యాలయం

అకాడమీ ఆధ్వర్యంలో లలితకళా పరిషత్‌చే స్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

అనంతపురం, ఫిబ్రవరి 8— ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీవారు రాయలసీమలో ఏర్పరచదలచిన నాటక విద్యాలయాన్ని అనంతపురంలో నెలకొల్పడానికి నమ్మతించారు. ఈ విషయం మొన్న జరిగిన స్థానిక లలితకళా పరిషత్ సభ్యుల సమావేశంలో కార్యదర్శి శ్రీ పి. ఎస్. శర్మ తెలియజేశారు. లలితకళా పరిషత్ చైర్మన్, జిల్లాకలెక్టర్ శ్రీ వి. నారాయణ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ నాట్య విద్యాలయాన్ని నిర్వహించడానికి కార్యవర్గానికి అధికారాలిస్తూ తీర్మానించారు.

సంగీత, నాటక అకాడమీ ఇదివరకే హైదరాబాద్, విజయవాడలో నాటక విద్యాలయాలు నిర్వహిస్తున్నది. మూడవ దానిని రాయలసీమలో స్థాపించాలని సంకల్పించి, తగిన పట్టణాన్ని ఎన్నిక చేయడానికి ఆంధ్రయూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ శ్రీ కె. వి. గోపాలస్వామిని నియమించారు.

శ్రీ గోపాలస్వామి గత డిసెంబర్‌లో రాయలసీమ ముఖ్య పట్టణాలు సందర్శించి అనేక మంది కళాకారులు, పెక్కు సాంస్కృతిక సంస్థలతో సంప్రతించి, అనంతపురంలోనే నాటక విద్యాలయాన్ని ఏర్పాటుచేయడం ఉచితమని తమ నివేదిక సమర్పించారు.

ఈ మేరకు అనంతపురంలో నాటక విద్యాలయానికి అకాడమీ పది వేల రూపాయల గ్రాంట్ ఇస్తుంది స్థానిక లలితకళా పరిషత్ ప్రాథమిక ఖర్చులు నాలుగు వేలు భరించవలసి వుంటుంది

దేశసంపద సద్వినియోగానికి సంస్కృతి, శిక్షణ

దోహదకరమని వరంగల్‌లో శ్రీ అప్పారావు అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్, ఫిబ్రవరి 8— వరంగల్ కళాశాలల మూడవ సాంస్కృతిక ఉత్సవాలు ఇటీవల మూడురోజులపాటు జరిగాయి. రాష్ట్ర సాంస్కృతిక మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించి వివిధ సాంస్కృతిక, వైజ్ఞానిక పోటీల విజేతలకు జరుమతి ప్రదానం గావించారు. ఉత్సవం అధ్యక్షులు ప్రొఫెసర్ వి. వి. ఎల్. రావు, ప్రొఫెసర్ ఎన్. వి. శ్రీధర్, శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు సాంస్కృతిక కార్యక్రమాల ప్రాధాన్యత వివరించారు.

ఉత్సవాలకు శ్రీ జి. రంజిత్‌నారాయణ కార్యదర్శి, శ్రీమతి సల్లూనా మహిళా కార్యదర్శిగా వ్యవహరించారు.

మంత్రి శ్రీ అప్పారావు ప్రసంగిస్తూ, సమాజంలో మంచి, చెడు సమ్మిశ్రితమయి ఉన్నాయని, విద్యార్థులు మంచిని మాత్రమే గ్రహించవలెనని సలహా ఇచ్చారు. దేశంలోని సంపత్తి సద్వినియోగానికి చక్కని సంస్కృతి, శిక్షణమాత్రమే దోహదం చేయగలవని ఆయన చెప్పారు.

సాధు వస్వాని నిర్యాణానికి పిఠాపురంలో సంతాపం

పిఠాపురం, ఫిబ్రవరి 8—ఋషితుల్యులు, సాధు శ్రీ టి. ఎల్. వస్వాని (పూనా) నిర్యాణానికి స్థానిక శ్రీ సూర్యరాయ ఆర్ట్స్ కార్యాలయంలో రెండవతేదీ రాత్రి జరిగిన సమావేశంలో సంతాపం ప్రకటించారు. శ్రీ సుందరరావు సాధువుగారుపని నిస్వార్థసేవను, దేశకల్యాణంకోసం ఆయనచేసినకృషిని వివరించారు. "దాదాజీ" శ్రీ వస్వానీ తమ 87 వ యేట గత నెల 16 వ తేదీన కాలధర్మం చెందారు.

సంధ్యాల తాలూకా కిసాన్ కాంగ్రెస్ సంఘం

సంధ్యాల, ఫిబ్రవరి 8— ఇటీవల ఇక్కడ తాలూకా రైతు కాంగ్రెస్ కమిటీ సభ్యులు సమావేశమై ఈ కింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: శ్రీ బి. వెంకటరెడ్డి అధ్యక్షులు, శ్రీ డి. రామగోపాలరెడ్డి, శ్రీ కె. వి. నారాయణ్ ఉపాధ్యక్షులు, శ్రీ సి. హాన్సేన్ అర్గనైజింగ్ సెక్రెటరీ; శ్రీ వై. శౌరెడ్డి కోశాధికారి.

ఫిబ్రవరి రెండవ తేదీన శృంగేరీ పీఠాధిపతి శంకరాచార్యులవారు శ్రీశైల ఆలయ గోపురానికి కలశస్థాపన చేసినప్పుడు తీసిన చిత్రం. శ్రీ జె. వి. సరసింగరావు, దేవాలయాల కమిషనరు శ్రీ జి. నారాయణచెట్టిగార్లనుకూడా ఫొటోలో చూడవచ్చు

బందరు వార్తలు

హోటల్స్‌కు ఆహార పదార్థాల సరఫరా

జిల్లా సప్లయి ఆఫీసర్‌కు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఫిబ్రవరి 8— స్థానిక కాఫీ, భోజన హోటల్స్ తరపున శ్రీ పి. మంజప్ప మొన్న కృష్ణాజిల్లా సప్లయి ఆఫీసర్ శ్రీ బాలాజీసింగ్‌గారు ఒక విజ్ఞప్తి పత్రం అందచేస్తూ కాఫీ భోజన హోటల్స్‌కు ముఖ్యమైన పదార్థాల సప్లయి విషయంలో ఎదురవుతున్న అవాంతరాలు ఏర్పడినాయని, వారికి ఇచ్చే కోటా అవసరాలనుబట్టి సప్లయిచేస్తే బ్లాక్ మార్కెట్‌లో కొనవలసిన పనిలేదని వివరించారు.

అన్ని హోటల్స్ క్రమబద్ధమైన ఒకేరేటు నిర్ణయించవలెనని, ఫలహారాలు తయారీలో నాణ్యం పెంచవలెనని, వాటి రేట్లు అమితంగా పెంచరాదని చెబుతూ ఆహార పదార్థాల సప్లయి విషయంలో లంగర హోటల్స్‌కున్న సరళుల జాబితాల ప్రకారమే ఇప్పుడు కూడా ఇస్తే ఆలోచనలో వున్నామని జిల్లా సప్లయి ఆఫీసర్ శ్రీ బాలాజీసింగ్ అన్నారు.

గాయక పితామహ వర్ధంతి

బందరు, ఫిబ్రవరి 8 —"ఆంధ్ర గాయక పితామహ" శ్రీ గరికపర్తి కోటయ్య దేవర 42వ వార్షికోత్సవం ఆయన జ్యేష్ఠపుత్రులు శ్రీ పాపయ్య లింగందేవర భవన ప్రాంగణంలో ఇటీవల వారంరోజులపాటు నిర్వహించారు.

ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభకు పురపాలక సంఘం మాజీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఆకునూరి వెంకటరామారావు అధ్యక్షతవహించారు. శ్రీ కోటయ్య దేవర దక్షిణ భారతవనిలో శాస్త్రీయ సంగీతం ప్రచారంచేసి, పేలాది శిష్యులను తయారుచేసిన సర్వతీస్వరూపులని ప్రస్తుతిస్తూ శ్రీయుతులు వి. వి. నారాయణరాజు, చిన్నకోట వెంకటేశ్వరరావు ప్రభృతులుప్రసంగించారు.

శ్రీ కోటయ్యదేవర చిత్రపటాన్ని మొదటిరోజున మేళతాళాలతో పురవీధులలో ఊరేగించారు.

బందరు-తిరుపతి ఆర్. టి. సి. బస్సులు తిరిగి ప్రారంభం

బందరు, ఫిబ్రవరి 8 — బందరు డిపో నుంచి తిరుపతివెళ్ళే ఆర్. టి. సి. బస్సులను గత అక్టోబర్ నెలనుంచి రద్దుపరచిన విషయం "ఆంధ్రజ్యోతి" పాఠకులకు విదితమే. తిరుపతి డిపో నిర్వహణలో రెండవ తేదీనుంచి ఈ సర్వీస్‌ను తిరిగి ప్రారంభించారు.

గత నెల 23వ తేదీనుంచి బందరు-పామర్రు షటిల్ సర్వీసులు కూడా ప్రారంభించారు. లోగడ బందరు-ఇంటుమిల్లి సర్వీసులు 12 ఉండేవి. ప్రయాణీకుల రద్దీ పెరగడంవల్ల ఒకటవ తేదీనుంచి మరి రెండు సర్వీసులు పెంచారు.

బందర్-గుంటూరు, విజయవాడ పల్లె ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు కండెక్టర్లు లేకుండా నడిపే పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలుస్తున్నది.

బందరు డిపోలోవున్న బస్‌లు దూలపరకు పోతాని, వాటితో ప్రమాదాల సంఖ్య పెరుగుతున్నది. వీటిని నివారించడానికి ఈ నెలలో బందరు డిపోకు 40 కొత్త బస్సులు వస్తున్నాయని చెబుతున్నారు.

వేమూరుమండలంలో గ్రంథాలయం స్థాపన

బందరు, ఫిబ్రవరి 8— కృష్ణాజిల్లా మొవ్వ పంచాయతీ సమితి వేమూరుమండలంలో రెండవ తేదీన రవీంద్ర యువజన సంఘం ఆధ్వర్యాన రవీంద్ర గ్రంథాలయాన్ని స్థాపించారు. సభకు శ్రీ వడ్డి రంగారావు అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ తాత వెంకటస్వామి యువజన సంఘం కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. బి. డి. ఓ. శ్రీ నెమ్మాని నారణప్ప రేడియో సెట్‌కు ప్రారంభోత్సవం గావించారు. ఎస్. ఇ. ఓ. శ్రీ బి. అర్థర్‌పాల్ రవీంద్రుని చిత్రపటాన్ని ఆవిష్కరించారు. సమితి స్థాయీ యువజనసంఘం అధ్యక్షులు శ్రీ కోనేరు నరసింహారావు రవీంద్ర గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేశారు.

సభలో శ్రీయుతులు ఎ. లచ్చిరెడ్డి, ఎస్. కోటేశ్వరరావు, డి. సూర్యారావు, పినిశెట్టి కాటేశ్వరరావు, వడ్డి పాండురంగస్వామి తుకారాం ఉపన్యసించారు. శ్రీ తోట రామాను జయ్య వందనసమర్పణతో సభ ముగిసినది.

రక్షణనిధికి మెడికల్ అసోసియేషన్ విరాళం

బందరు, ఫిబ్రవరి 8— కృష్ణాజిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌వారు మొన్న జాతీయ రక్షణ నిధికి కలెక్టర్ శ్రీ జయకర్ పి. జాన్సన్‌కు చెయ్యి రూపాయలు సమర్పించారు. ఈ సందర్భంలో స్థానిక "గిల్డ్‌హాల్"లో ఏర్పాటుచేసిన సభకు జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం. పి. శర్మ అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ తుర్లపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావు తమ సంఘం కార్యక్రమాలు కలెక్టర్‌కు వివరించారు.

కంచడంలో మహిళా గ్రామ సహాయకుల శిక్షణ శిబిరం

బందరు, ఫిబ్రవరి 8—కృష్ణాజిల్లా బంటుమిల్లి సమితి ఆధ్వర్యాన కంచడంలో ఇటీవల మూడు రోజులపాటు మహిళలకు గ్రామ సహాయక శిక్షణ శిబిరం ఏర్పాటుచేశారు. జండా ప్రతిష్ఠాపన శ్రీమతి ఎమ్. కస్తూరిదేవి జరిపారు. శ్రీమతి పి. లింగయ్యచౌదరి అధ్యక్షతన శిబిర ప్రారంభోత్సవం కానసగళ్ళులు శ్రీ పిన్నింటి వేమిరెడ్డి రామేశ్వరరావు జరిపారు. సమితి అధ్యక్షులు శ్రీ నల్లమోతు కోటిసూర్యప్రకాశరావు ప్రదర్శనశాలకు ప్రారంభోత్సవం జరిపారు.

సభలో వి. డి. ఓ. శ్రీ ఎ. వి. ఎస్. ఎస్. సూర్యనారాయణమూర్తి, శ్రీయుతులు బోగేశ్వరరావు, వెంకట్రావు, కుమారి జయలక్ష్మి మొదలగు, శ్రీ ప్రయోగ ఉపన్యసించారు. వి. సరళాదేవి తమ అంశంపై శిక్షణ ఇచ్చారు. భజనలు, నాటికలు, కోలాటాలు, ఆటల పోటీలు ఏర్పాటుచేసి బహుమతులు ప్రదానం జరిపారు. సర్పంచ్ శ్రీ నల్లమోతు వీరరాజు తగు ఏర్పాట్లు గావించారు. శిబిర నిర్వహణకు బి. డి. ఓ. శ్రీ అకెళ్ళ సూర్యనారాయణమూర్తి పర్యవేక్షణలో ఎస్. ఇ. ఓ. శ్రీ టి. దనంజయరావు, ముఖ్య సేవిక కుమారి కె. వెంకటసుబ్బమ్మ, కార్యకర్త శ్రీ గంగవరపు రావు ప్రత్యేక కృషి చేశారు.

ఉయ్యూరులో నలుగురు కళాకారులకు సన్మానం

ఉయ్యూరు, ఫిబ్రవరి 8—ఇక్కడి శ్రీలలిత గానసమితి వారు ప్రముఖ కళాకారులు శ్రీ జక్కనాచారి, శ్రీమతి పువ్వుల అనసూయ, శ్రీ మోపర్రుదాసు, శ్రీ ఎ. పాండురంగదాసు మొన్న సన్మానించారు. సభకు పంచాయతీ ఉపసర్పంచ్ శ్రీ వి. రామారావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ శివరావు మన్నె కళాకారులకు నటరాజ విగ్రహాలు బహూకరించారు.

పైసూరు యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ పదవికి డాక్టర్ శ్రీమాలి రాజీనామా?

మైసూరు, ఫిబ్రవరి 8— మైసూరు విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ కె.ఎస్. మాలి తమ రాజీనామా విషయంపై వచ్చిన వార్తలను గురించి వ్యాఖ్యానించడానికి నిరాకరించారు. నిన్న ఈ విషయమై పత్రికా విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ తమ రాజీనామా వార్తలను నిర్ధారించడంగాని, కాదనడంగాని డాక్టర్ శ్రీమాలి చేయలేదు.

రాష్ట్ర శాసన మండలిలో ఇటీవల డాక్టర్ శ్రీమాలి రాజీనామా విషయం ప్రస్తావించగా, ప్రస్తుత పరిస్థితిలో రాజీనామా చేస్తాలనని ఆయన అన్నారు.

ప్రభావితంచేసే విద్యావిధానం

నర్సరావుపేటలో మంత్రి శ్రీ గురుమూర్తి అభిభాషణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నర్సరావుపేట, ఫిబ్రవరి 8— "స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో అనేక మార్పులు వస్తున్నాయి. పోషణిద్దు సమాజ నిర్మాణం క్రియాత్మకంగా మన ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఆర్థిక, రాజకీయ, సాంఘిక సమానతలు సాధించ కలిగిననాడే మనలక్ష్యం నెరవేరుతుంది. దోపిడి రహిత సాంఘిక వ్యవస్థ స్థాపనకోసం మనం కృషిచేయాలి. మన విద్యాలయాలు, సంస్థలు ఇందుకు అవసరమైన విద్యావిధానం ప్రవేశపెట్టి విద్యార్థులను అందుకు అనుగుణ్యంగా తీర్చిదిద్దాలి" అని ఆంధ్రప్రదేశ్ కార్మిక, సమాచార, రవాణా శాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి మొన్న స్థానిక ఎన్. ఎస్. ఎస్. కాలేజి ఆవరణలో శ్రీ పొట్టి శ్రీరాములు స్మారకనిధి సంస్థ ఆధ్వర్యాన జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ అభిభాషించారు.

ఈ సందర్భంలో జరిగిన వక్తృత్వపు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సంస్థ కార్యదర్శి శ్రీ గుంటుపల్లి వెంకటేశ్వరరావు వార్షిక నివేదిక చదివారు. న్యాయ నిర్వేశకులుగా నర్సారావుపేట అడిషనల్ సబ్జడ్జ్ మేజస్ట్రేట్ శ్రీ బి. ఎన్. రాయ్, జిల్లా రిజిస్ట్రార్ శ్రీ కుప్పుస్వామి, పురపాలక సంఘం బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి పి. రాజేశ్వరమ్మ, స్కూల్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి వి. వి. దయామణి వ్యవహరించారు.

"సర్వ పతకం" ప్రథమ బహుమతి శ్రీ వి. రవీంద్రరెడ్డి, ద్వితీయ బహుమతి శ్రీ ఏ. ఉగ్రనరసింహం, తృతీయ బహుమతి శ్రీ ఏ. మురళీ కృష్ణకు లభించాయి.

శ్రీ వి. వి. రమణారెడ్డి సర్వోదయ సిద్ధాంతాల గురించి ప్రసంగించారు. శ్రీ కపిలవాయి కాశీరామారావు మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు.

మంత్రి రహదారి బంగాళాకర్చకు రాగానే పలువురు అధికార, అనధికార ప్రముఖులు, గుంటూరు కార్మిక నాయకులు శ్రీయుతులు మల్లయ్యలింగం, గాదె అంజనేయ శర్మ, సమాచార శాఖోద్యోగి శ్రీ ఎస్. గోపాలకృష్ణమూర్తి, కె. వై. ఎస్. పి. శ్రీ రేవతి రావు తదితరులు స్వాగతమిచ్చారు. మంత్రి వెంట హైదరాబాద్ డిప్యూటీ మేయర్ కె. కొండలరెడ్డికూడా వచ్చారు.

మాచర్లలో వస్త్ర వ్యాపారుల సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

మాచర్ల, ఫిబ్రవరి 8— క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవం ఇటీవల జరిగినది. శ్రీ మాడా వెంకట నారాయణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కిందివారిని నూతన కార్యవర్గంగా ఎన్నుకున్నారు: అధ్యక్షులు: శ్రీ వి. రామాంజనేయులు, ఉపాధ్యక్షులు: షేక్ సైదాసాహెబ్, కార్యదర్శి: శ్రీ కనిగిరి వెంకటేశ్వర్లు, సహకార్యదర్శి: శ్రీ కంభంపాటి చిన పిచ్చయ్య, కోశాధికారి: శ్రీ చుక్కూరు చిన వెంకటసుబ్బయ్య, సభ్యులు: శ్రీయుతులు ఇర్నుడిపెట్టి వెంకటసుబ్బయ్య, దయారాం జోషీ, అల్లు నారాయణ, మాజేటి సైదయ్య, శ్యామాడి రామసుబ్బయ్య, చలురాల కృష్ణమూర్తి, పటూరి కృష్ణమూర్తి.

సాయంత్రం విజయవాడకు చెందిన శ్రీ శేలప్రోలు వెంకటేశ్వర్లు అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. శ్రీయుతులు తైనాల చక్రవర్తీ సాహెబ్, మాడా వెంకటరాయణ, పోలిశెట్టి జాన్సన్, టి. రామాంజనేయులు ఉపన్యసించారు.

శ్రీకాకుళంలో పాఠశాలల అథెలిటిక్ పోటీలు ప్రారంభం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 8— శ్రీకాకుళం జిల్లా అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ పి. సత్యానంద సాగర్ మొన్న శ్రీకాకుళంలో జిల్లా బాలుర అథెలిటిక్ పోటీలను ప్రారంభిస్తూ షాట్‌పుట్‌ను విసిరి అందరి మన్ననలు పొందారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎస్. డి. హుస్సేని అధ్యక్షత వహించారు. అంతర్జాతీయ క్రీడోత్సవాలలో పాల్గొనడానికి ప్రతి విద్యార్థికి అవకాశమున్నదని, కనుక విద్యార్థులందరు ఈ అవకాశాలను వినియోగించుకొని అన్ని ఆటలపోటీలలోను పాల్గొనవలసిందిగా తమ అధ్యక్షోపన్యాసంలో శ్రీధరావులు ఉద్బోధించారు.

శ్రీ వి. వి. ఎస్. చలపతిరావు ప్రేక్షకులను ఆహ్వానించారు. శ్రీయుతులు పి. సీతారామయ్య ఆంధ్ర ఇండియన్, ఎం ఎ. రషీద్ పాఠశాల ఇండియన్, ఎం. శ్రీనివాసరావు అసోసియేషన్ ఇండియన్ ఆవిష్కరించారు. శ్రీ జి. ధర్మారావు వందనసమర్పణచేశారు

నెల్లూరులో ఆహారక ల్తీ నేరానికి రు 250 లు జరిమానా

నెల్లూరు, ఫిబ్రవరి 8 — నెల్లూరు జిల్లా అడిషనల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ వి. సుబ్బారావు. ఎస్. భీమయ్య అనే వ్యక్తికి ఆహారక ల్తీనేరం కింద రు 250 లు జరిమానా విధించారు.

ఎస్. భీమయ్య తీపికజ్జాలను కల్తీచేసి అమ్ముతున్నందుకు నెల్లూరు మునిసిపాలిటీ పబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సి. వి. సుబ్రహ్మణ్యం ఇతనిపై కేసు పెట్టారు.

సాలూరు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

15-2-66వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు, ఈ క్రింది ఫర్నిచర్ సప్లయికి సీల్డు టెండర్లు తీసుకొనబడును. ప్రతి ఆర్టిల్‌కు రేట్లు గుర్తింపబడినవి. నిర్ణయించబడిన కాలము తరువాత టెండర్లు పంపినచో అంగీకరింపబడవు. (1) బడ్జెటుకు రు. 25/— (2) బడ్జెటుకు రు. 100/—లు, ఈ రెండు ఆర్టిల్స్‌కు డిపాజిట్ కట్టవలెను.

వరుస నెం.	ఆర్టిల్ వివరం	కావలసిన నెం. లు
1.	ఎలిమెంటరీ స్కూల్స్‌లో ఉపయోగించే బ్లాక్‌బోర్డులు: సైజ్: 3'-0 × 4'-0" × 0'-1" సాల్‌వుడ్ ఫ్రేంతో వుండి, ముందు ఫ్రేమ్‌కు 0'2" × ½" వుండి వెనక సపోర్ట్‌కు 0'-'2" × 0'-2" సపోర్ట్ చేయుటకై 3 చెక్కబోర్డులు, నల్లరంగుతో పూయవలెను.	25 నం. లు
2.	సిట్టింగ్ బెంచీలు: పొడుగు 6'-0 తో వెడల్పు 1'-6" తో 1½" సైజ్‌గల ఫ్రేంలకు సాల్‌వుడ్ ఉపయోగించి, 1'-6" × 0'-2" × 0'-3"ల సైజ్‌తో మూడు చెక్కబోర్డులతో సపోర్ట్ చేయబడియుండవలెను.	100 నం. లు

గమనిక: ఆర్డర్లు తీసుకున్న తేదీ నుంచి నెల రోజులలోపుగా ఫర్నిచర్ సప్లయి చేయవలెను.

(సం) ఎస్. ఎస్. రామకృష్ణారావు,
కార్యదర్శి, మరియు ప్రత్యేక అధికారి.

వర్గీకృత ప్రకటనలు

టెండరు నోటీసు

నర్సాపురం మునిసిపాలిటీ

1966-67 సంవత్సరం నర్సాపురం మున్సిపాలిటీకి కావలసిన స్టేషనరీ సామానులు, పశువుల మేత, కన్జర్వెన్సీ సామానులు, మలేరియా, డీసలు మరియు కిర్బీనాయిల్, అప్పుడప్పుడు టెండరింగ్ పద్ధతి, ప్రెస్‌రూట్సు, రైట్లు అద్దెకు దొరికించుటకు మరియు కాంటరీ పనివారికి కొబ్బరిబొండాలు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు 21-2-66 తేదీ సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో మునిసిపల్ సెక్రటరీగారి వద్ద గాని, వారివద్ల అధికారము పొందినవారి వద్దగాని వేలం వేయబడును.

వేలం నిబంధనలు, ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును.

(సం) ఎస్. వి. సుబ్బారావు,
సెక్రటరీ.

టెండరు నోటీసు

రామచంద్రపురం మునిసిపాలిటీ

22-2-1966వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు రామచంద్రపురం మునిసిపాలిటీ కార్యదర్శిచే ఈ క్రింది వస్తువుల సప్లయికి సీల్డ్ టెండర్లు తీసుకొనబడును. హాజరయిన టెండరుదార్ల సమక్షంలో కార్యదర్శిచేగాని, లేక ఆయన ప్రతినిధిచేగాని అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు అవి తెరవబడును.

సప్లయి వివరములు;

1. కొబ్బరినూనె	50 కేజీలు
2. టార్పోలిన్ 501	70 నెం. లు.
3. ఉపర్స్ శ్రీ గణములు ఒక్కొక్కటి (హోల్డ్ లూమ్)	70 నెం. లు.
పెండరు డిపాజిట్	రు 30/-
పెండరు షెడ్యూలు ధర	రు 1/-

ఏ ఒక్క టెండరుగానీ అన్ని టెండర్లు గానీ త్రోసిపుచ్చు, లేక అంగీకరించు హక్కులు ఎగ్జిక్యూటివ్ కమిటీకి లేక కౌన్సిల్‌కు ఉన్నవి.

ఆర్. రామారావు,
కార్యదర్శి,
రామచంద్రపురం మునిసిపాలిటీ.

టెండరు నోటీసు

మల్లవోలు పంచాయతీ

కృష్ణాజిల్లా బందరు తాలూకా మల్లవోలు గ్రామ పంచాయతీకి ఈ క్రింద నిర్దేశించిన రోడ్ల, మోరి పనులు నిర్వహించుటకు మరియు వస్తువులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 16-2-66 తేదీ 3 గంటల వరకు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని స్వీకరింపబడి అదే రోజు 4 గంటలకు తెరవబడును. టెండరుదార్లు నిర్ణయించిన ధరావత్తుపెట్టి టెండర్లు పెట్టవలయును. టెండరు షరతులు యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

1. రేడియో బిల్డింగు కట్టుట, రోడ్లనిర్మాణము, నూతన నిర్మాణము మొ॥ అరు పనులు నిర్వహించుటకు ఎస్టిమేట్లు మొత్తము రు. 6,860/-

N.B:- ధరావత్తు ఒక్కొక్క ఎస్టిమేటు విలువపై నూటికి రు. 5/- ధరావత్తు

2. 1966 సం॥నకు స్టేషనరీ సామాన్లు సప్లయిచేయుటకు	10/-
3. 1966 సం॥నకు పంచాయతీ నిర్వహణకి బట్టలు సప్లయి చేయుట	5/-
4. రోడ్డురోలరుకు యినుపరాళు సప్లయి చేయుట	5/-

M. సూర్యనారాయణమూర్తి, బి ఎ.
5-2-66. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

వేలం నోటీసు

నర్సాపురం మునిసిపాలిటీ

1966-67 సంవత్సరం నర్సాపురం మున్సిపాలిటీ యీజమాన్యములో నున్న రోజువారీ మార్కెట్టు, పన్నుగట్టి బజారు, జంతు వధశాలలో పీజు వసూలుచేసుకొను హక్కు, కార్టుస్టాండులో పేడ దొడ్డి ప్రోగుచేసుకొను హక్కు, మరియు సెలవారీ అద్దెకు మీద పాత్రుస్థాల్ను, మాంసము దుకాణములు అద్దెకు తీసుకొనే హక్కులు మరి 22-2-66 మంగళవారం 2 గంటల లగాయితు మునిసిపలు ఆఫీసులో మునిసిపల్ సెక్రటరీగారి వల్లగాని, వారివల్ల అధికారము పొందినవారి వల్లగాని వేలం వేయబడును.

వేలం నిబంధనలు, ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును.

(సం) ఎస్. వి. సుబ్బారావు,
సెక్రటరీ.

వేలం నోటీసు

మార్కాపురం మునిసిపాలిటీ (కర్నూల్ జిల్లా)

మార్కాపురం మునిసిపాలిటీకి చెందిన కూరగాయల మార్కెట్టు, బండ్ల మెట్టు, గొర్రె లేక మేక మరియు జంతు వధశాలలో 1966-67 సంవత్సరములో రుసు

ధరవరలు

బియ్యం ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 8--

సంబల్లు (కిచిడి)	100 కిలోగ్రా	76.02
అక్కుల్లు		63.45

ధాన్యం ధరలు

అక్కుల్లు	75 కిలోగ్రా	29.21
సంబల్లు (కిచిడి)		35 2

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రామ్		380.00
.. 10 గ్రాములు		3.90

అపరాలు

కందులు కొత్తవి	100 కిలోగ్రా	68.00
కందులు పాతవి		70.00
మినుములు	పాతవి	70.00
మినుములు	కొత్తవి	75.00
పెసలు కొత్తవి		70.00
పెసలు పాతవి		79.00
శనగలు		127.77
పేరుశనగకాయ		116.65
పేరుశనగనూనె		340.00
పేరుశనగ పప్పు		168.65

మద్రాసు మార్కెట్

మద్రాస్, ఫిబ్రవరి 8 —

పేరుశనగనూనె	ఓపెనింగ్	328.00
ఆముదం నూనె		270.00

జి.పి. ఇంగువ

మాపర్ సైన్ మిక్సి

గోపాల్‌జీ అండ్ కం 218 పామ్యూల్ స్ట్రీట్ బొంబాయి-3
దక్షిణ భారతలో డిస్ట్రిబ్యూటర్లు:
గోపాల్‌జీ అండ్ కం 203 గోవిందప్పనాయక్ స్ట్రీట్.
పోస్టుబాక్స్ నం 1265 మద్రాస్-1
అన్ని ప్రొవిషన్ స్టోరులందును లభించుచున్నది

పోస్టల్ ఎంప్లాయిస్ మహాసభ:

రాష్ట్రాల ప్రతినిధుల నిర్ణయంపై తర్జనభర్జన

—తరచు గందరగోళ పరిస్థితి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఫిబ్రవరి 8 —

రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న అఖిలభారత తపాలా శాఖ సిబ్బంది తొమ్మిదవ మహాసభ విషయ నిర్ణయసభలో పాల్గొనే అర్హతగల ప్రతినిధులను ఎన్నికచేయడం జరిగినది.

తరచు తర్జనభర్జనలు, గందరగోళస్థితి సర్వసాధారణ పరిస్థితిగా మహాసభ కార్యక్రమాల నిర్వహణ కొనసాగినది. ఇష్టాగోష్ఠిగా ఏర్పాటుచేసిన ఈ సమావేశం రెండు శిబిరాలుగా విడిపోయినట్టు సుస్పష్టం అయినది, మైసూరు, మహారాష్ట్ర, ఒరిస్సా మరికొన్ని రాష్ట్రాలలోని ప్రతినిధులు ప్రత్యర్థి వర్గంగా వ్యవరిస్తున్నట్టు తన్పిస్తున్నది.

ప్రతినిధులుగా ఎన్నికచేయడంలో వివాదాలున్నవక్షంలో వాటిని ద్విసభ్య సంఘం పరిశీలించగలదని సభాధ్యక్షులు శ్రీ కె. జి. లోన్ ప్రకటించారు. ఈ ప్రతిపాదనపై కూడా ఓటింగ్ జరిగినది.

పాయింట్ ఆఫ్ ఆర్డర్లు, పాయింట్ ఆఫ్ ఇన్‌ఫర్‌మేషన్, సూచనలు పేరిటసభకార్యక్రమాల నిర్వహణకు తరచు అంతరాయాలు కలగడం, మరొక వర్గం ప్రతినిధులు వాటికి అంతరాయాలు కలిగిస్తూ కేకలువేయడం పరిపాటి అయినది.

మైసూరు, ఒరిస్సాలకు రావలసినమేరకు ప్రతినిధుల సంఖ్యను సంఘం నాయకత్వం నిరాకరించినదని, తాము పంపిన 800 రూపాయల మనియార్డర్లు సకాలంలో అందలేదనే సాకుతో ప్రాధినిత్యం యివ్వడానికి నిరాకరిస్తున్నవని మైసూరు ప్రతినిధులు ఆరోపిస్తున్నారు మైసూరు నుంచి 75 మంది ప్రతినిధులుగా వచ్చారు.

నేటి పరకు ఎట్టి సమస్యలను సమావేశం చిత్తశుద్ధితో పరిశీలనకు ఉపక్రమించలేదు నేటి మధ్యాహ్నం తంతి తపాలాశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ జైన్ ప్రసంగిస్తారు. ఈ సందర్భంలో ఎట్టి అవాంఛనీయమైన సంఘటనలకు ప్రతినిధులు దిగజారరాదని సభాధ్యక్షుడు పదేపదే విజ్ఞప్తి చేశారు.

మైసూరు రాష్ట్రంనుంచి పొరుగు రాష్ట్రాలకు ఆహార ధాన్యాలను అక్రమంగా రవాణా చేయడాన్ని నిరోధించడానికి తగు చర్యలను గైకొన్నట్టు రైల్వేపోలీస్ సూపరింటెండెంట్ శ్రీ మహమద్ ముస్తాఫా ఫిబ్రవరి 8 ఏదవతేదీన చెప్పినట్టు గుంటూరు వార్త.

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల కరువుభత్యం

హెచ్చించాలని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు హెచ్చించిన కరువుభత్యం చేట్లు సమంజసంగా లేవని. ఉద్యోగులకు అన్యాయం జరిగిందని కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వ శాఖలలోని పారిశ్రామిక యూనియన్‌లు. రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ఉద్యోగుల సంఘాల ప్రతినిధుల సంయుక్త కార్యావరణ సంఘం శ్రీ మద్దూం మొహియుద్దీన్ అధ్యక్షతన నిన్న ఇక్కడ సమావేశమై, కేంద్ర ప్రభుద్యోగులతో సమానంగా రాష్ట్ర ఉద్యోగులకు కూడా కరువు భత్యం మంజూరు చేయాలని. ఆర్. టి. సి. సిబ్బందికి, విద్యుచ్ఛక్తి బోర్డు పనివారికి, పెన్షన్ బుక్ ప్రెస్ సిబ్బందికి బోనస్‌లు చెల్లించాలన్న యూనియన్‌ల కోర్కెలను ప్రభుత్వం నిరాకరిస్తున్నదని విమర్శించారు.

తమ కోర్కెలను ప్రభుత్వం ఫిబ్రవరి మాసాంతానికి అంగీరించని పక్షంలో మార్చిలో ఒక రోజు సమ్మె చేయాలని ఈ సమావేశంలో నిశ్చయించారు.

కామరాజ్‌తో జైన్ భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8— కేరళ మాజీ గవర్నరు శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ నేడిక్కడ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను కలుసుకున్నారు.

హైదరాబాద్ కార్పొరేషన్‌కు ప్రభుత్వ గ్రాంటు

పెంచాలని సిటీ మునిసిపల్ కాంగ్రెసు పార్టీ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— కడచిన శనివారంనాడు మునిసిపల్ కాంగ్రెసు పార్టీ సభ్యులు నగర కాంగ్రెసు కార్యాలయంలో సమావేశమై హైదరాబాద్ కార్పొరేషన్ పట్టులోను, ఏరిపాలనలోను తీవ్రమైన మార్పులు తేవాలని సూచించారు.

నగర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎర్రం సత్యనారాయణ అధ్యక్షతలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి శ్రీ వెంచు రామానాయుడు కూడా హాజరయినారు.

కార్పొరేషన్‌కు సాలీనా మంజూరు చేస్తున్న పది లక్షల రూపాయల గ్రాంటును హెచ్చించలేదని నగరజనాభా పెరిగిన దృష్ట్యాను, మురికివాడలుకూడా పెరిగినందువల్ల ఈ గ్రాటును పెంచడం అవసరమని శ్రీ సత్యనారాయణ వివరించారు.

ఈ సూచనను ప్రభుత్వం పరిశీలించగలదని మంత్రి శ్రీ వెంచు రామానాయుడు హామీ యిచ్చారు.

పారిశ్రామిక ప్రదర్శన

పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— ఎగ్జిబిషన్ సొసైటీవారు ఏర్పాటు చేసిన అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలో జరిగిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి నిన్న సాయంత్రం రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టంఛాను విశ్వే బహుమతులు ప్రదానం చేశారు.

ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ గవర్నరుకు స్వాగతమిచ్చిన సందర్భంలో మాట్లాడుతూ, వివిధ పోటీలలో గెలుపొందిన వారికి ఎగ్జిబిషన్ సొసైటీ ఏటా పదివేల రూపాయల విలువగల బహుమతులను వంచిపెడుతున్నదని తెలిపారు.

ఎగ్జిబిషన్ సొసైటి కృషిని గవర్నర్ ప్రశంసించారు.

షెడ్యూల్డు కులాలకు ఉద్యోగావకాశాలు

కార్మికమంత్రికి రాష్ట్రసంఘం కార్యదర్శి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— రాష్ట్ర షెడ్యూల్డు కులాల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఆర్. కాజామ్, గత ఆదివారంనాడు రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ బి.వి. గురుమూర్తిని కలుసుకుని ఇంటనగరాలలోని షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన తరగతుల వారి నిరుద్యోగ సమస్యలను వివరిస్తున్న మెమొరాండం సమర్పించారు.

విద్యావంతులై వున్నప్పటికి సమాజంలో బలహీన వర్గాలవారికి సముచితమైన ఉద్యోగాలు లభించడం లేదని, షెడ్యూల్డుకులాలు, వెనుకబడిన తరగతుల వారికి ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలలో తగు సౌకర్యాలు లేవని పై మెమొరాండంలో పేర్కొన్నారు.

ఈ విషయంలో అవసరమైన చర్యలు గైకొన వలసిందిగా మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు.

విద్యార్థి సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— హైదరాబాద్ విద్యార్థి సంఘం వార్షిక సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, డాక్టరు హెచ్. జె. భాభాల నిర్యాణం పట్ల గాఢ సంతాపాన్ని వ్యక్తపరుస్తూ ఈ సమావేశంలో తీర్మానించారు.

పణుదేరి విద్యార్థి మహాసభ చేసిన తీర్మానాలను ఈ సమావేశంలో ఆమోదించారు.

ఈ ఏడాదికి యూనియన్ అధ్యక్షుడుగా ఆర్ట్స్ కాలేజికి చెందిన విద్యార్థి శ్రీ వి. ప్రభాకర్ ఎన్నికైనారు. శ్రీ మసూద్ అలి, మిస్. కల్పన, శ్రీ బి. నాగభూషణంలు ఉపాధ్యక్షులుగాను, శ్రీ అజీజ్ పాషా ప్రధాన కార్యదర్శిగాను ఎన్నికైనారు.

శ్రీ ఎమ్. ఎ. ఖాన్ కార్యదర్శిగాను, శ్రీ సుధాకర్ కోశాధికారిగాను ఎన్నికయ్యారు. 11 మంది సభ్యులతో కార్యవర్గం ఏర్పాటుచేయబడింది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ పయనం

హైదరాబాద్, ఫిబ్రవరి 8— రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రం ఇక్కడనుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. ఢిల్లీ నుంచి ఆయన కాంగ్రెసు మహాసభలకు హాజరవడానికి జైపూర్ వెడతారు. ఈనెల 14 వ తేదీన తిరిగివస్తారు.

రంజీట్రోఫీ క్రికెట్:

మైసూరు చే ఏడు వికెట్లకు 243 పరుగులు

—రెండవ ఇన్నింగ్స్ ఫలితాలు

బెంగుళూరు, ఫిబ్రవరి 8—

నేడు ఇక్కడ మైసూరు, రాజస్థాన్ జట్టులమధ్య జరుగుతున్న రంజీట్రోఫీ క్రికెట్ సెమీ-ఫైనల్స్ ఆఖరురోజు పోటీలో భోజన విరామ సమయానికి మైసూరు జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్ల నష్టానికి 193 పరుగులను సాధించింది. భోజన విరామ సమయం తరువాత 20 నిమిషాలకు 243 పరుగులను సాధించి మైసూరు జట్టు రెండవ ఇన్నింగ్స్ ఆటను క్లోజ్ చేసింది.

మైసూరు జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో సాధించిన 193 పరుగులలో కె. హెచ్. నాగభూషణ్ (అవుట్ కాలేదు) 41 పరుగులను చేశారు. రాజగోపాల్ 23 పరుగులను స్కోరు చేశారు.

నిన్నటి రోజు ఆటలో రాజస్థాన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 458 పరుగులను సంపాదించింది. కాని మైసూరు మొదటి ఇన్నింగ్స్‌లో 397 పరుగులను మాత్రమే చేసింది. దీనితో రాజస్థాన్ జట్టుకు మైసూరుపై 61 పరుగుల లేదాతో మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం లభించింది.

స్కోరు వివరాలు: మైసూరు జట్టు మొదటి ఇన్నింగ్స్: 397 పరుగులు. రాజస్థాన్ జట్టు మొదటి ఇన్నింగ్స్: 458 పరుగులు. పి. సి. పోడార్ 51, ఆర్. ఎన్. రంగా 1, దురాపీ 7, హనుమంత సింగ్ 82, వి. ఎల్. మంజ్రేకర్ 175, కె. ఎమ్. రంజా 5, పి. శర్మ 44, నాథ్ సింగ్ 44. సి. జి. జోషి 16, భట్నగర్ 2. సుందరం 10, ఎక్స్‌ట్రాలు 21 మొత్తం 458 పరుగులు.

వికెట్ల నష్టం:- 1-7, 2-23, 3-116, 4-207, 5-234, 6-360, 7-378, 8-401, 9-402.

మైసూరుజట్టు రెండవ ఇన్నింగ్స్:- రాజగోపాల్ 28, కృష్ణమూర్తి 7, కుందేరన్ 2. అశోకానంద్ 46 వి. సుబ్రహ్మణ్యం 19, నిజాం హుస్సేన్ 13, కె. హెచ్. నాగభూషణ్ (అవుట్ కాలేదు) 41, ఏ. వి. జగన్నాథ్ 13, జె.వి. పటేల్ (అవుట్ కాలేదు) 4. ఎక్స్‌ట్రాలు 19, మొత్తం భోజన విరామ సమయానికి ఏడు వికెట్ల నష్టానికి 193 పరుగులు.

వికెట్లనష్టం: 1-22, 2-33, 3-58, 4-100, 4-112, 6-150.

కడప జిల్లా పందిళ్ళపల్లిలో ప్రేలుడుప్రమాదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8— కడప జిల్లా పందిళ్ళపల్లిగ్రామంలో ఒక బావిలో ప్రమాదవశాత్తు డైనమైట్ ప్రేలిన పరిణామంగా ఇద్దరువ్యక్తులు గాయపడ్డారు. గాయపడిన వారిలో ఒక వ్యక్తి నేటి ఉదయం అనువత్తిలో మరణించాడని పోలీసుల రిపోర్టు ననుసరించి తెలుస్తున్నది.

సంస్కృత విద్యార్థులకు నాల్గవ అఖిలభారత వత్తృత్వపు పోటీ ఫిబ్రవరి 19, 20 తేదీలలో దర్భంగాలోని కామేశ్వర్ సింగ్ సంస్కృత విశ్వవిద్యాలయంలో జరుగుతుందని పట్నా వార్త.

ద్వితీయ
పారిశ్రామిక ప్రదర్శన
విజయవాడ 1966
(మునిసిపల్ స్టేడియం గ్రౌండ్స్)

పారిశ్రామిక మరియు వాణిజ్యం, మొదలైన ప్రదర్శనలకు
గొప్ప సదవకాశము
త్వరగా మీ స్టాల్స్‌ను బుక్ చేసుకోండి
ఆఖరు తేదీ 19-2-66
—— వివరములకు కార్యదర్శిని సంప్రదించండి ——

ఫోన్ : 125
విజయవాడ,
ది. 7-2-'66

బి. రవీంద్రనాథ్,
కార్యదర్శి,
పారిశ్రామిక ప్రదర్శన,
మునిసిపల్ ఆఫీస్, విజయవాడ.

నేడే ప్రారంభం!



వాణీమహల్ - విశాఖపట్నము
రవీంద్రా ఆర్టు పిక్చర్స్
జమీందార్
నాగేశ్వరరావు - కృష్ణకుమారి
రేలంగి, విజయలక్ష్మి, గుమ్మడి, సూర్యకాంతం, నాగభూషణం, లింగమూర్తి
హేమలత, నెల్లూరు కాంతారావు
సంగీతం : టి. చలపతిరావు స్క్రీన్‌ప్లే అండ్ దర్శకత్వం : వి. మధుసూదనరావు
నిర్మాత : తమ్మారెడ్డి కృష్ణమూర్తి
వాణి పబ్లిసిటీస్ వాణి రిలీజ్

టివియస్ వారిచే అమ్మబడతాయి
-ఇవి దీర్ఘకాల పరీక్ష చేయబడిన
ఆటో విడిభాగాలు

ప్రత్యక్షంగా ఉపయోగంలో వినియోగించవని నిరూపింపబడిన వాటినే టివియస్ వారు అమ్ముతారని మోటారు, బస్ ఫ్లీట్ యజమానులు రెండవ వారు అమ్మే విడిభాగాలు ఇతర బ్రాండు వాటికంటె చాలా ఎక్కువగా ప్రతి సంవత్సరం అమ్ముడు పోతున్నాయనంటే అర్థమేమి లేదు.
మీ నిర్ణయాలు మన్నలను లగ్గించుకోండి; దాని పరీక్ష చేయండి టివియస్ వారు అమ్మే విశిష్టమైన విడిభాగాలను ఉపయోగించండి.

టివియస్ వారు అమ్మే నమ్మకమైన విడిభాగాలు:

Standard Battery · Canara Springs and Leaves · FERODO Brake Linings · MICO Fuel Injection Parts · BORG & BECK Clutch Spares · CD TVS Air-assisted brakes · TRANCO VALVES · KAP AUTO PARTS · DOUBLE PARTS · ROLON Timing Chains · FRITZ Filter Elements · Fender Fan Belts · Tie Rod Ends · BINGO-ROYAL Gaskets and Radiators · allite Bulbs · ABC Bearings · Fin-flex Cables · HELLA Horns · MBC Bearings · Sunfit Machined Auto Parts · TEX Wiper arms and Blades · SIRUBBER Rubber parts · Ap Accurate products · SUNKAST Ferrous and non-ferrous castings



TVS

టి. వి. సుంద్రం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మదురై · తిరుచి · తిరునల్వేలి · పుదుక్కోట్టై · కోయంబత్తూరు · త్రివేంద్రమ్
సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు · బెంగళూరు · సికింద్రాబాద్ (A.P.)
మద్రాస్ ఆటో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు · బెంగళూరు
JWT-TVS-3444

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada 2
Editor : Narla Venkateswara Rao.